# పున్నా శతకం

మతము మతమటంచు పెక్కు
వితండ వాదనలుజేయు విద్రోహులిలన్
మతమే సమ్మతమందును
మతమనగా మానవతయె మరువకు పున్నా

ధర్మము దప్పిన వారిల
దుర్మతులై సంచరింత్రు దుష్టులు చూడన్
ధర్మము నీడన నిల్చిన
ధర్మమె కాపాడునిన్ను ధరణిల పున్నా



– పున్నమి
సెల్:92464 10639


నేటినిజం

# సాహితీ కెరటాలు

E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com

2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 గురువారం 22-5-2025


## ఘంటారావం

బీజాన్ని చీల్చిన వేరు
విస్తరిస్తే అంతర్గతం
భూమిని చీల్చిన వృక్షం
విస్తరిస్తే బహిర్గతం.

నిజాయితీగా నిలవడమంటే
నిష్టూరంగా మారడమే
ఊసరవెల్లిగా ఉండడమంటే
వేషాలెన్నో వేయడమే.

నలుగురు నడిచే
దారిలో నడవాలనుకోకు
నలుగురికి దారిదీపమై
వెలగాలని మరువకు

పుట్టుకతోనే ప్రతిభను
పట్టుకొస్తారనుకోకు
ప్రేరణే ప్రతిభకు
ప్రాణమని మరువకు.

నిద్రకు
నిర్లక్ష్యం చేయకు
ఆరోగ్యాన్ని
అస్తవ్యస్తపర్చకు.



–గంటా మనోహర్‌రెడ్డి
సెల్:9949992964



# అందరూ మెచ్చే "నాకు నచ్చిన పుస్తకం"

డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ గారి సంపాదకత్వంలో వెలువడిన ఒక మంచి వ్యాస సంకలనం "నాకు నచ్చిన పుస్తకం". ప్రభాకర్ గారు కవి, రచయిత, విమర్శకులు. "భవానీ సాహిత్య వేదిక" వ్యవస్థాపక అధ్యక్షు లుగా వ్యవహ రిస్తున్నారు. వీరు సాహిత్యాభిలాషతో రచయితలను, కవులను ప్రోత్సహిస్తూ వారి రచన లను అచ్చు రూపంలో అందిస్తున్నారు. భవానీ సాహిత్య వేదిక ద్వారా వీరు ప్రచురించిన 111 వ పుస్తకమిది. వీరు స్వయంగా ఎనిమిది పుస్తకాలు ప్రచురించారు.

ప్రభాకర్ గారు "నాకు నచ్చిన పుస్తకం" పేరిట 30 మంది రచయితలు, రచయిత్రులు వారికి నచ్చిన పుస్తకాలను గురించి వ్రాసిన సమగ్రమైన వ్యాస సంకలనాన్ని ఇటీవల వెలువరించారు. ఇందులో రచయితలు, రచయిత్రులు తమకు నచ్చిన కథల గురించి, నవలలను గురించి, కవితలను గురించి, నాటకాలను గురించి, తత్వాలను గురించి, సాహిత్య విమర్శలను గురించి అవి తమకు ఎందుకు నచ్చాయో సహేతుకంగా వ్యాసాల రూపంలో వివరించారు.

'గొల్ల రామవ్వ'' మన మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు గారి రచన. ఈ కథలోని పాత్రల సమయ స్ఫూర్తి, డెసిషన్ మేనేజ్మెంట్ తనకు ఎంతో నచ్చాయని శ్రీ పాణ్యం దత్త శర్మ గారు వివరించారు. "ఇట్లు మీ విధేయుడు" భమిడిపాటి రామగోపాలం గారు రాసిన కథా సంకలనం. ఈ కథలలో సంభాషణా చమత్కారం, విమర్శనాత్మక శైలి, సందేశాత్మకత తనకు నచ్చాయని శ్రీమతి రామకూరి లక్ష్మిమణి గారు వ్రాశారు. రావూరి భరద్వాజ గారు "జీవన సమరం" పేరిట "ఈనాడు" దినపత్రికలో వ్రాసిన "వ్యధార్థ జీవుల యధార్థ చరితలు" సామాజిక జీవనానికి ప్రతిబింబాలవడం వల్ల తనకెంతో నచ్చాయని శ్రీమతి లేదాళ్ల జయ గారు చక్కటి విశ్లేషణతో కూడిన వ్యాసాన్ని అందించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ భానుమతి రామ కృష్ణ గారి కలం నుంచి జాలువారిన "అత్తగారి కథలు" లోని రచనా కౌశ లం, సామా జిక చైతన్యం తనకెంతో ఇష్టమని శ్రీమతి లతా మూర్తి గారు తెలిపారు. తన జన్మభూమి, పౌరు షాల గడ్డ అయినా పల్నాడు గురించి, అక్కడి వీరుల చరిత్రను గురించి శ్రీ రెంటాల గోపాలకృష్ణ గారు వ్రాసిన పల్నాటి వీర చరిత్రను తన అభిమాన గాథగా శ్రీమతి ఆవలకొండ అన్న పూర్ణ వర్ణించారు. కేవలం సమస్య లను చూపడమే కాకుండా వాటికి పరిష్కారాలను కూడా సూచిస్తూ శ్రీ కె.ఎన్.ఎస్.రాజు గారు రాసిన "కె.ఎన్.ఎస్. రాజు కథలు" తనకు నచ్చిన కథలని శ్రీ కె.వెంకట స్వామి గారు వ్రాసారు. శ్రీ రమణ గారు వ్రాసిన" మిథునం" లోని ఒక్కొక్క కథ రెండు మూడు రసాల మిశ్రమం అని, కొన్ని పెదవుల మీద నవ్వులు పూయిస్తే, మరికొన్ని కళ్ళంట నీళ్లు తెప్పిస్తాయని వ్రాస్తూ ఆ కథల అనుభూతుల మంచి గంధాన్ని రోజు కాసింత మెడకు పూసుకోమని శ్రీమతి అవధానుల విజయలక్ష్మి గారు మనకు అందించారు. సంక్లిష్ట మానవ సంబ ంధాల సూక్ష్మ పరిశీలనలతో నిండిన కథానికల సమాహారం అయినటు వంటి మునిపల్లె రాజు గారి "దివో స్వప్నాల తో ముఖాముఖి''తనను ఎంతో ప్రభావితం చేసిన పుస్తకమని శ్రీ వడలి రాధాకృష్ణ గారు తెలిపారు.

రాచమల్లు రామచంద్రా రెడ్డి గారు రాసిన "సారస్వత వివేచన"లో వారు విమర్శలో వేసిన మార్గం ప్రత్యేకమైనదని, అందుకే తనకా పుస్తకం ఎంతో నచ్చిందని శ్రీ తోకల రాజేశం గారు తెలిపారు.

కీర్తిశేషులు గురజాడ అప్పారావు గారు అతిక్లిష్టమైన అనేక సాంఘిక పరిస్థితులను, ఆధునిక జీవితాన్ని చిరంజీవులుగా నిలిచిపోయే పాత్రలతో వ్రాసిన "కన్యాశుల్కం" నాటకం అంటే తనకు అభిమానమని శ్రీమతి వేమూరి కమ లాకర్ సుజాత పేర్కొన్నారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న కులతత్వాన్ని, మనిషిని మూఢత్వంలో ముంచే మతాన్ని నిరసిస్తూ శ్రీశ్రీశ్రీ సిద్ధప్ప వరకవి రాజయోగి వ్రాసిన తత్వ కవిత "జ్ఞాన బోధిని" తనకు నచ్చిన పుస్తకంగా శ్రీ మలిచెట్టి కుమార్ గారు తెలిపారు.

"కెరటం నా ఆదర్శం" అనే ఆచార్య భావన్ గారి కవితా సంపుటిలోని అభ్యుదయం, ఆశావాదం, అభినవ భావమధురిమలు తనకు నచ్చాయని శ్రీమతి గుదిమెళ్ళ శిరీష రఘురాం గారు మనకు 64 రేకుల కవితా పుష్పాన్ని పరిచయం చేశారు. విశ్వనాథ సత్యనారాయణ గారి అపూర్వ సృష్టి అయిన "కిన్నెరసాని పాటల" లోని భావుకత, నీతి తనకెంతో ఇష్టమంటూ డాక్టర్ చామర్తి రమాదేవి గారు మరొకసారి కిన్నెరసానిని తెలుగు పాఠకుల ముందుకు తెచ్చారు. చారిత్రక నేపథ్యంతో డాక్టర్ సి.నారాయణరెడ్డి గారిచే రాయబడిన అద్భుత గేయ కావ్యం "కర్పూర వసంతరాయలు"తనకు నచ్చిన కావ్యముగా శ్రీమతి పబ్బ జ్యోతి లక్ష్మి గారు తెలిపారు. తాపీ ధర్మారావు గారి పద్యఖండకావ్యం "పాతపాళీ"లోని భాష, పరిశోధన, సాహిత్య, శృంగార, ప్రయోగాత్మక, హేళనాది విషయాలే కాకుండా అందలి అభ్యుదయ భావాలు తనకు నచ్చాయని శ్రీ కర్నేన జనార్దన్ రావు గారు పేర్కొన్నారు. గురజాడ రాఘవ శర్మ గారు తమ పద్య కావ్య ఖండిక " కల్హలత" ను శ్రీకృష్ణునితో వాత్సల్య భక్తిలో ఉండి, శ్రీకృష్ణోపాసన చేసి రచించి, భక్తితో తమ జన్మను తరింప చేసుకున్నారని అందుకే ఈ గ్రంథం తనకెంతో ఇష్టమని శ్రీమతి గురజాడ రాజరాజేశ్వరి గారు తెలిపారు. గురజాడ అప్పారావు గారి "పుత్తడి బొమ్మ పూర్ణమ్మ" లోని విశ్లేషణ తనకు ఎంతో ఇష్టమని శ్రీమతి కె.అమృత జోత్స్నగారు తెలిపారు. దాశరథి కృష్ణమాచార్య గారి "అగ్నిధార" ఒక విప్లవ చైతన్య మని, స్ఫూర్తిని నింపే అందలి కవిత లు తనకెంతో ఇష్టమని శ్రీ ఏ.ఆర్. శ్రీకాంత్ గారు వివరించారు. తెలుగు



ప్రతుల కోసం :
–డా.వైరాగ్యం ప్రభాకర్
సెల్ : 9014559059

వారి సంస్కృతిని, గొప్పతనాన్ని ప్రతి పద్యంలో చొప్పిస్తూ శ్రీ గుండవరపు లక్ష్మీనారాయణ గారు వ్రాసిన కళాకేళి తన అభిమాన కావ్యమని డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి గారు తెలిపారు. మునిగంటి వేంకట రామాచార్యులు గారు వ్రాసిన "ఆత్మీయ స్పర్శలు"లోని రచనలు నిజజీవితాలకు చాలా దగ్గరగా ఉన్నందున తనకెంతో నచ్చాయని శ్రీమతి నందివాడ చిన్నాదేవి గారు అన్నారు. రావికంటి రామయ్య గుప్త గారు రాసిన "నగ్న సత్యాలు" శతకం సమాజానికి హితం చేకూర్చే పద్యాలతో కూడినందున తనకు అభిమాన పాత్రమైందని డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ గారు తెలిపారు.

మాలతి చందూర్ గారు తన "భూమి పుత్రి" నవలలో ఆడపిల్లలు కష్టాలు ఎదురైనప్పుడు విధిని నిందించకుండా, అంది వచ్చిన అవకాశాలను అందుకుంటూ జీవితాన్ని చక్కదిద్దుకోవాలని సందేశాత్మకంగా తెలియజేయడం తనకెంతో నచ్చిందని డాక్టర్ బండారి సుజాత గారు తన అభిప్రాయాన్ని తెలియజేశారు. పరమహంస యోగానంద గారిచే వ్రాయబడిన స్వీయ అద్భుత అనుభవాల సమాహారం "ఒక యోగి ఆత్మకథ" తన అభిమాన రచనగా శ్రీమతి మల్లేల విజయలక్ష్మి గారు తెలిపారు. కల్హణ మహాకవి వ్రాసిన కాశ్మీర రాజుల చరిత్ర అయినటువంటి "రాజతరంగిణి" ఆధారంగా పిలకా గణపతి శాస్త్రి గారు రచించిన "కాశ్మీర పట్టమహిషి"తనకు ఎంతో నచ్చిన పుస్తకంగా శ్రీమతి వడ్డే( మిడమనూరు) హిమాలిని గారు పేర్కొన్నారు. వృత్తిపట్ల నిబద్ధత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం తెలియజెప్పూ పాఠకులలో స్ఫూర్తిని నింపే మాలతి చందూర్ గారి "సద్యోగం"నవల తన అభిమాన రచనగా శ్రీమతి పప్పు శాంతాదేవి గారు తెలిపారు. తెలుగు సంప్రదాయం, సంస్కృతులను ప్రతిబింబిస్తూ సంఘసంస్కరణ గురితో, సామాజిక స్పృహతో కందుకూరి వీరేశలింగం పంతులుగారు వ్రాసిన "రాజశేఖర చరిత్ర" తనకు నచ్చిన పుస్తకంగా శ్రీమతి ప్రభాశాస్త్రి జోశ్యుల గారు చెప్పారు. మన పల్లెల జనజీవన సౌందర్యం, కట్టుబాట్లు, రాజీ పడని, రాజీ పడిన తరాల అంతరాలను స్పృశిస్తూ సాగే గొల్లపూడి మారుతీ రావు గారి "సాయంకాలమైంది" తనకెంతో ఇష్టమైన నవలగా డాక్టర్ రావ్. ఎస్. ఉమ్మెత్తాల అన్నారు. సమాజంలో ఒక తరం చదువరులకు ఆదర్శంగా ఉండాలని, ముఖ్యంగా యువతను ప్రభావితం చేసిన యద్దనపూడి సులోచన రాణి నవల "సెక్రటరీ"తనకు నచ్చిన నవలగా శ్రీమతి ఎ. రాజ్యలక్ష్మి గారు పేర్కొన్నారు.

ప్రముఖ రచయితలు రచయిత్రులు వ్రాసిన గొప్ప రచనలు తమకు ఎందుకు నచ్చాయో తెలియజేస్తూ, ఆయా పుస్తకాలలోని సారాంశాన్ని క్లుప్తంగా పరిచయం చేస్తూ ముప్పై మంది రచయితలు, రచయిత్రులు వ్రాసిన సమగ్ర విశ్లేషణల కదంబమే "నాకు నచ్చిన పుస్తకం".

ఈ పుస్తకాన్ని మనకు అందించిన శ్రీ వైరాగ్యం ప్రభాకర్ గారి కృషి అభినందనీయం.

ప్రభాకర్ గారు ఇటువంటి మరిన్ని పుస్తకాలను ప్రచు రించాలని అభిలషిద్దాం.



–వడ్డే (మిడమనూరు)
హిమాలిని
9642457551

# కన్నవారి కలలు-పిల్లల బాధ్యతలను తెలిపే కవితా సంకలనం!



– దాస్యం సేనాధిపతి
సెల్:9440525544

శ్రీమతి కొసరాజు సామ్రాజ్యం గారు స్థాపించి, నిర్వహిస్తున్న కొసరాజు ఆర్తి & జాహ్నవి స్మారక ఛారిటబుల్ ట్రస్ట్, సాహితీ కిరణం సౌజన్యంతో.. నిర్వహిం చిన జాతీయ స్థాయి కవితల పోటీలో వచ్చిన కవితల్ని ఏర్చి కూర్చి **"ఎదురు చూపులు"** కవితా సంకలనాన్ని వెలువరించారు. **''కన్న వారి కలలు-పిల్లల బాధ్యతలు"** అంశంపై పోటీ నిర్వహించి, శ్రీమతి కొసరాజు సామ్రాజ్యం గారి సంపాద కత్వంలో ఓ సంకలనాన్ని తీసుకురావడం స్వాగతింపదగింది. శ్రీమతి కొసరాజు సామ్రాజ్యంగారు వృత్తి రీత్యా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగ విరమణ చేసి.. తమ కుటుంబంలో ఎదురైన విషాద ఘటనలను ఆధారం చేసుకుని.. బాధను లోలోన దాచుకుంటూ.. తమకు దూరమైన కన్న కూతురు కొసరాజు ఆర్తి, అల్లుడు ఓంకార సిద్ధార్థ చౌదరి, మనుమరాలు కొసరాజు జాహ్నవిలు వేరు వేరు ఘటనల్లో అసువులు బాయటం.. కూతురు ఆర్తి– మనుమరాలు జాహ్నవి స్మారకంగా ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి.. సాహితీ కిరణం మాసపత్రిక వారి సౌజన్యంతో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించారు. బహుమతు లనూ పంచారు. ఓ సంకలనాన్ని వెలువ రించారు. ఈ సంకలనంలో బహుమతులు పొందిన కవితలతో పాటు.. పోటీకి వచ్చిన మిగతా కవితలను జోడించి 63 కవితలకు చోటు కల్పించారు. కన్న వారి కలలు నెరవేర్చడంలో పిల్లల బాధ్యతలను ఆవిష్కరిస్తూ రాయబడిన ఇందలి కవితలు చాలా వరకు ఆర్ద్రంగా మలచబడినాయి. తల్లిదండ్రులు పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం.. ఏ లోటూ రానివ్వకుండా చూస్తే.. పిల్లలు తమ వంతు బాధ్యతగా జీవన సంధ్యలో ఉన్న కన్న వారిని ఎలా ఆదరించాలో, కంటికి రెప్పలా ఎలా చూసుకోవా లో వివరించే కవితలు ఉన్నాయి. కరీం నగర్‌కు చెందిన సోమిశెట్టి వేణుగోపాల్‌కు పోటీలో జాతీయ స్థాయి ప్రథమ బహుమ తిని పొందారు. **'ఫ్లెమింగో పక్షులు'** శీర్షికతో సోమిశెట్టి రాసిన కవితలు ప్రకటించిన భావాలు నడుస్తున్న చరిత్రకు అద్దం పట్టే విధంగా ఉన్నాయి. రెక్కలొచ్చిన పక్షిలా విమానం ఎగిరిపోయింది. ఆ విహంగాన్ని పొదిగిన మొన్నటి గూడు చెదిరిపోయింది. 'పున్నామ స్వర్గం' అమెరికాకు అమ్ముడు పోతే.. మెట్టినింటి దీపాన్ని ఆస్ట్రేలియా అక్కున చేర్చుకుంది. మిగిపోయినవి నాలుగు గోడలు మాత్రమే అంటూ.. ఉపాధి వేటలో దేశం కాని దేశంకు పిల్లలు వెళ్లిపోయాక.. తల్లిదండ్రుల పరిస్థితిని ఆవిష్కరిస్తూ కవితను ఎత్తుకున్న తీరుబాగుంది. అమ్మా..! నాన్నా..! అనే పిలుపుల ప్రతిధ్వనులకు బదులివ్వలేని.. భావోద్వేగాలకు నిర్వచనంలేదిక్కడ అంటూ కొనసాగించారు. బాధ్యతలు తీరిపోయినా బరువు రెట్టింపైన అనుభూతి.. ఏ మూల వెతికినా జ్ఞాపకాల నీడలే.. పురిటి నొప్పు లు.. పుట్టిన రోజులు తప్పటడుగులు.. గొప్ప చదువులు.. వంటి పాత జ్ఞాపకాలు కన్న వారికి గుర్తొచ్చే అనుభవాలను కవి ఆర్ద్రంగా దృశ్యమానం చేశారు. ఇద్దరితో మొదలైన కుటుంబం. ఎదిగీ ఎదిగీ మళ్లీ ఇద్దరి వద్దే ఆగిపోవడాన్ని ఈ కవితలో కవి బలంగా ప్రస్తావించారు. అడపా దడపా కనిపించి వెళ్లడానికి ఫ్లెమింగో పక్షులు వాళ్లు అంటూ వ్యాఖ్యానించారు.



ప్రతులకు:
కొసరాజు సామ్రాజ్యం
ఇ.నెం.1-1-9/1
మోహన్‌నగర్, కొత్తపేట్
హైదరాబాద్-500 102.
సెల్: 96400 15514



ముఖ్యమైన విపత్తులు వెన్ను తట్టి ప్రోత్సహించాలి. వలసవెళ్లిన వారసుల తిరుగు ముఖంలో.. అప్పుడు శ్మశాన వైరాగ్యం కనిపిస్తుంది. స్థిత ప్రజ్ఞతను బోధించిన స్వార్థం కన్నీళ్లను రెటీనా బాక్స్‌లో ఫ్రీజ్ చేసి పెడుతుంది అంటూ సోమిశెట్టి వేణుగోపాల్ రాసిన కవిత అందరినీ కదిలిస్తుంది. ఆలోచింపజేస్తుంది. కన్న వారి కలల సాకారంలో పిల్లల బాధ్యతను గుర్తు చేస్తుంది. ద్వితీయ బహుమతి పొందిన డా॥ ర్యాలీ శ్రీనివాస్ **"కలల అంతర్ధానం"** కవితను వాణ్ణి చూసేందుకు.. మా ఊహలకు విమానం రెక్కలు కడుతున్నాం బోసి నవ్వుల దీపాల్లో వాడి వెలుగుల్ని నెమరేస్తున్నాం. గుమ్మం ముందు చూపుల్ని కాపల్లా ఉంచుతున్నాం. కళ్లకు కష్టం కలగకుండా.. కాస్తంత చెమ్మరింతను అద్భుతం కూడా! అంటూ కవితాత్మ కంగా ప్రారంభించారు. అన్నపూర్ణ పేరి రాసిన **"అందాల హరివిల్లు"** కవితకు వెయ్యి రూపాయల బహుమతి వచ్చింది. ఇలా ఎన్.లహరి, జె. శ్యామల, షేక్ కాశింబి, మాడిశెట్టి శ్రీనివాస రావు, పెనుమాక నాగేశ్వర రావు, కృష్ణ పొట్ల చెరువు, సయ్యద్ జహీర్ అహ్మద్ లకూ వెయ్యి రూపా యల బహుమతి లొచ్చాయి. అన్న పూర్ణ పేరి **"అందాల హరివిల్లులు"** కవితలో అందాల హరివిల్లులో విహంగాల (విమానాల) హోరులో.. కన్న వారి కలలకు మబ్బులు అడ్డొస్తున్నాయి. పిల్లల బాధ్యతలకి గాలి చప్పుళ్లు అడ్డుకుంఉన్నాయంటూ ముగించడం బాగుంది. ఎన్.లహరి రాసిన **"ఎదురు చూపులు"** కవితలో నీ రాకను చూస్తే చాలు.. కన్న మా కలలు నెరవేరి మనసులు ఉప్పొంగుతాయి. పెదాలపై చిరునవ్వులు విరబూస్తాయంటూ ప్రారంభించిన తీరు అభినందనీయంగా ఉంది. వృద్ధాప్య భారంతో .. ఎముకల గూడు కట్టుకున్న మా బతుకుల్లో.. నీ కమ్మని మాటలు కడుపు నింపి.. కొత్త ఆశలు చిగు రు తొడుగుతాయి అంటూ కొనసాగించడం బాగుంది. **"ఇంకిన మనషితనం"** శీర్షికతో జె. శ్యామల రాసిన కవితలో.. హక్కులంటేనే అందరికీ మక్కువ! బాధ్యతల మాట చెవికెక్కేది హుళక్కే అని వ్యాఖ్యానించారు. మనిషితనమే ఇంకినప్పుడు.. ఆప్యాయతలే ఆవిరైనప్పుడు ఎవరికి ఎవరు? అని ప్రశ్నించారు.

షేక్ కాశింబి **'మమతల మార్గం'** శీర్షికతో రాసిన కవితలో.. కొత్త పోకడల నిచ్చెన లెక్కి ఆకాశపు హద్దులనందుకునే వేళ.. కన్న వారిని పదిలంగా పొదువుకుని.. కాపాడుకునే కన్న తల్లులవ్వాలి పిల్లలు అని ఆకాంక్షించారు. "గ్రహణం పట్టిన సూర్యచంద్రులు" కవితలో మాడిశెట్టి శ్రీనివాసరావు మాతృదేవోభవ.. పితృదేవోభవ సూక్తులకు పిల్లలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. గుండె గుడిలో ప్రతిష్ఠించిన మూల విరాట్టులుగా పిల్లలు మారాలని సూచించారు. **'అండదండలు'** కవితలో పెనుమాక నాగేశ్వరరావు కన్న వారి ప్రేమలో స్వార్థ ఉండదని పిల్లలు గ్రహించాలి. పిల్లల ప్రేమ నిస్వార్థంగా లేకున్నా.. పెద్దలు నిగ్రహించుకోవాలని హితవు పలికారు. **"రక్త బంధాల లోగిలి"** కవితలో వృద్ధాశ్రమాలవైపు ఆలోచన పెట్టరాదని సయ్యద్ జహీర్ అహ్మద్ రాశారు. **'కరువైన కరెన్సీ కాలంలో''** కవితలో కృష్ణపొట్ల చెరువు దయగల ఒక్కమాట.. ధైర్యమిచ్చే ఒక్క స్పర్శ.. కరువైన కాలంలో.. భగవత్ స్వరూపాలనే మరచి పోతున్నామంటూ వాపోయారు. ఇకనైన నైతిక ధర్మాలకి విలు వనిచ్చి కాపాడుకుందాం అంటూ పిలుపు నిచ్చారు. ప్రేమానురాగాలతో ఆయుర్దాయాన్ని పెంచు కుందాం అంటూ కొనసాగిం చడం బాగుంది.

ఇప్పుడు ఎవరి జీవితం వాళ్లదే.. గిరిగీసి అందులో ఉంచలేం.. అనుభవాలే మళ్లీ మనిషిని చేస్తుందంటూ చొక్కర తాతారావు రాస్తే.. ఆట పాటల బాల్యం అందని పండైందని బట్టీ చదువుల మాటున బందబారిపోయిన దని టి.పావెల్ అభిప్రాయపడ్డారు.

పక్షిపిల్ల సైతం తన బ్రతుకును తానే నిర్దేశించుకుంటుంది. మరీ మీకెందుకు బెంగ, భేషజం? రెక్కలు తొడగండి చాలు.. అది ఉభయ తారకం అంటూ ముర్తుజా ఎస్. రాస్తే.. కన్న వారి కలలు కల్లలు చేయకండి అంటూ వరిమి వెంకట సత్యమూర్తి పేర్కొన్నారు.

బండ్ల తారకేశ్ అంశం వెలుగు లో.. గజల్ ద్వారా అమ్మ వేదనను ఆవిష్కరిస్తే.. గతం మరిచిన నా పిల్లలు అంటూ ఓట్ర ప్రకాశరావు తమ అనుభవాలను మనతో పంచుకున్నారు. మేమున్నామనే భరోసా కల్పిస్తూ వారికి తమవైన కోరికలూ ఇష్టాలూ ఉంటాయని ఆలోచించమని అంబల్ల జనార్ధన్ సూచిస్తే.. కాలంతో పాటు మనం కూడా మారాలంటూ నెల్లుట్ల శ్రీనివాసులు పేర్కొంటే.. నీలాంటి వరపుత్రుని కన్నందుకు ఈ జీవితానికి ఈ సంతృప్తి చాలు అంటూ రంగ బాబు అభిప్రాయపడ్డారు. ఇప్పుడు మట్టిముద్దల నిండా చదువుల వాసనలే.. తరతరాలకు వాటిని మోసుకుపోవాలనే తపనలే అంటూ శింగరాజు శ్రీనివాసరావు రాస్తే.. జ్ఞాన విజ్ఞాన వినయ విధేయత సంపదలపై చెప్పించాలి గురుబోధన అటూ బుర్రా ప్రభాకర్ సూచించారు.

కన్నవారి కలలు సాకారమవ్వాలంటే సక్రమ మార్గంలో పెంచాలని గరిగిపాటి మాస్టారు పేర్కొంటే.... మమ్మల్ని ఎదగనీయండి.. స్వేచ్ఛగా ఎగరనివ్వండి.. చల్లని చూపులు ప్రసరించే మర్రిచెట్టంత నీడ మీది! కాసింత ఎండ పొడ కోసం తహ తహ మాది అంటూ బండారి రాజ్‌కుమార్ తమ కవితను తీర్చిదిద్దారు. వృద్ధుల జీవితాలన్నీ ఆనందమయం కావాలంటే ఏం చేయాలో.. యం. బాలగంగాధరయ్య రాస్తే.. సభ్య సమాజం తలెత్తుకునే విధంగా సత్యం శివం సుందరంలా పిల్లలను తీర్చిదిద్దుదాం అంటూ రాకుమార పిలుపునిచ్చారు. మీ ఆశలే మీ అమ్మానాన్నలవి కూడా! మీ కలలలో వారిని కూడా భాగస్వాములను చేయండని నాగిశెట్టి వెంకట రమణమూర్తి పేర్కొంటే.. ఎవరైనా

> **ఈ సంకలనంలో బహుమతులు పొందిన కవితలతో పాటు.. పోటీకి వచ్చిన మిగతా కవితలను జోడించి 63 కవితలకు చోటు కల్పించారు.**

గోరంత దీపం వెలిగిస్తే.. పెద్దవారి కళ్ళల్లో కొండంత వెలుగే అంటూ గట్టుపల్లి సీతారామారావు రాస్తే.. విశ్వజనీనమైన ప్రేమను పంచుదాం.. అందరి మనసుల్లో ఆనందం నింపుదాం ఎమ్. రుక్మిణి అభిప్రాయపడ్డారు. అమ్మంటే అలుపురాని అల–అఖరి ఊపిరి దాకా ఎండకూ వానకూ కరగని శిల అని పొత్తూరి సీతారామరాజు అంటే డా॥ కొర్లగుంట సాయిప్రసాద్ ఛందోబద్ధ పద్యాల ద్వారా డాలరు కొరకు సంఘాన డాబు కొరకు. మీసమొస్తూనే వీసాను మోసు కొళ్ళి.. వెళ్ళగొట్టిరి బిడ్డల వేల మైళ్ళు.. రాగ బంధాలు నశియించె రంగుమారి అంటూ ఆవిష్కరి ంచిన తీరు బాగుంది. సంతానమనే చెట్ల మధ్య కడతేరాలి కన్నవారు అంటూ వి.ఎస్.వి. ప్రసాద్ అంటే... అంశం వెలుగులో **"భేతాళ వారసత్వం"** శీర్షికతో అన్నం శివకృష్ణ ప్రసాద్ తమ భావాలను మనతో పంచుకున్నారు.

స్వేచ్ఛను, నియంత్రణను బ్యాలెన్స్ చేయడమే జీవితం అని రాఘవరాజు పట్టాభిరామ రాజు అభిప్రాయపడితే.. అమ్మ రుణం తీర్చుకోమంటూ కె.జె.ఎన్. రాఘవరెడ్డి తమ కవితను రూపుదిద్దారు.

తల్లిదండ్రుల దీవెనలే నీకు భిక్ష.. నీవు వారికి కావాలి, కొండంత రక్ష అంటూ డా॥ చీదెళ్ళ సీతాలక్ష్మి పేర్కొంటే..కన్నవారి కలలను నిజం చేసి కరుణతో కనికరించి.. మమ్మల్ని కష్టం తెలియకుండా చేరదీసిన.. అపురూపంగా చూసుకునే.. బంగారు తల్లి ఇవే మా శుభాభినందనలు అందుకో అంటూ చోడవరపు సాయిమన్విత ఆవిష్కరిస్తే.. యథా తల్లిదండ్రులు .. తథా పిల్లలు అంటూ చాడా మునిశేఖర రెడ్డి తమ కవితను తీర్చిదిద్దారు.

మళ్లీ పూయలేని లేమొగ్గ బాల్యం.. పెద్దల మాటను విడిపుచ్చి కారాదు పతనం అంటూ ఎ. సుధా కళ్యాని హితవు పలికితే.. తల్లి దండ్రులు నీలో చెడుకే శత్రు వులు.. నీవు బతికినంత కాలం ఆత్మీయ మిత్రు లని జనశ్రీ డా॥ జనార్ధన్ కుడి కాల అభిప్రాయపడ్డారు. అమ్మానాన్నల ఆశల కొలను యువత.. కోటి కోరికల ఆరాటాలే నేటి యువత.. అంటూ కె.వి. సుమలత తమ కవితను కొన సాగిస్తే.. నేను కన్న కల తీరానికి చేరి.. నా మనవడిలో ప్రత్యక్షమై నిలుచుండి పోయాడు అంటూ చలపాక ప్రకాశ్ తమ కవితను ముగించారు.

కుటుంబాన్ని కూలద్రోసి.. కన్నవారిని వృద్ధాశ్రమాల పాల్చేసే పిల్లలు కల్లలే కాని కల కాదని ఆ సూరి ఉషారాని తేల్చి చెబితే.. శంత నులు, శ్రవణులు, మార్కండే యులు, ప్రహ్లాదులు నడయాడిన ఈ పుణ్య భూమిలో దేశభక్తి, దైవభక్తి, బుద్ధభగవానుని బోధనలు బోధించి, బాధించైనా.. రేపటి తరాన్ని విశ్వ పౌరులుగా తీర్చి దిద్దాలంటూ తంగి రాల చక్రవర్తి హితవు పలికారు.

కన్న వారి కలలు కన్నీటి పాలు కాకుండా చూడాలని డా॥ మల్లాది విజయలక్ష్మి అంటే.. కన్నవారి ప్రేమతో ఎదిగిన మనసులు బాధ్యతలనెరిగి మసలు కోవాలని డా॥ మైలవరపు లలితకుమారి సూచించారు. అమ్మా నాన్నల ప్రేమ నీవెలా పొందావో అంతే ప్రేమను నీవు నీ పిల్లలకు ఇవ్వు అంటూ ఈ గ్రంథ సంకలనకర్త కొసరాజు సామ్రాజ్యం సూచిం చారు.

ఇంకా.. ఎ. బాబురావు, పచ్చా పెంచలయ్య, పి. శ్రీధర్, పూసాల సత్యనారాయణ, గాడేపల్లి మల్లికార్జునుడు, డా॥సి. ఉమాప్రసాద్, డా॥ నరేంద్రబాబు సింగూరు, ఆళ్ళ నాగేశ్వ రరావు, పెద్దాడ సత్యనారాయణ, శిడగం దొరయ్య, కాముని సుధాకర్, ప్రతాప వెంకట సుబ్బారా యుడు, డా॥ జి. నాగ మోహన్‌కుమార్ శర్మ (గౌరిపాటి శీను), డా॥ పి. అంజన్ కుమార్, ఎన్. సుదర్శన్‌రావు తది తరులు రాసిన కవితలు సంకలనానికి శోభను కూర్చాయి. ఇలా **"కన్న వారి కలలు-పిల్లల బాధ్యతలు"** తెలిపేలా పోటీలు నిర్వహించి.. ఓ సంకలనాన్ని వెలువ రించిన సంకలనకర్త కొసరాజు సామ్రాజ్యం గారికి అభినందనలు తెలుపుదాం.

పోటీ అనగానే విశేషంగా స్పందించి రాసిన కవితలు ఇవి. చాలా కవితల్లో కవిత్వ కనీస ప్రమాణాలు లేవు.. అభివ్యక్తిలో కొంత మంది మాత్రమే తమ ప్రతిభను ప్రదర్శించారు. మిగతా వారు పూర్తి వచనంలో.. మినీ వ్యాసాలుగా తమ కవితలను తీర్చిదిద్దారు. పదబంధ ప్రయోగంలో.. శిల్పం విషయంలో చాలా మంది కవులు చతురతను ప్రదర్శిం చడానికి ఇంకా కృషి చేయవలసి ఉంది.

బహుమతులు పొందిన కవితలు మాత్రం బాగున్నాయి. ప్రముఖ సాహితీవేత్త డా॥వై. రామ కృష్ణారావు గారి ముందుమాట గ్రంథానికి శోభను పెంచింది. ముఖచిత్రం ఆలోచనాత్మ కంగా ఉంది.. శ్రీమతి కొసరాజు సామ్రాజ్యం గారు స్థాపించిన కొస రాజు ఆర్తి & జాహ్నవి స్మారక ఛారిటబుల్ ట్రస్ట్ మున్ముందు మరిన్ని సమాజ హిత కార్యక్రమాలను నిర్వ హించాలని కోరుకుందాం.

కొసరాజు ఆర్తి, జాహ్నవి మరియు ఓంకార సిద్ధార్థ చౌదరిలకు అంజలి ఘటిద్దాం. సాహితీకిరణం ప్రచురణలుగా వెలువ రించిన శ్రీ పొత్తూరి సుబ్బారావు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# దారం గంగాధర్ కథల సింగిడి

పుస్తక సమీక్షలు

కథల సంపుటి 'సమాంతర రేఖలు రచయిత శ్రీ దారం గంగాధర్ బోధనా వృత్తి నుండి రీటయిరయిన వారు. శ్రోతల నాడి నెరిగి వారిని ఆకట్టుకొను రీతిలో చెప్పగలదిట్ట. సస్య కేదారాలు, సాహితీ కేదారాలు రెంటినీ సాగు చేయగల నిపుణత కల్గిన వారు. లోగడ వీరు వ్రాసిన కథ, నవలల సంపుటాలు సాహితీ ప్రియులను ఆకట్టుకోవటమే కాదు, పునర్ముద్రణకు కూడా నోచుకున్నవి. నీతి పూరితమై సమాజానికి సత్సందేశాలనిచ్చే కథలు వ్రాయటం దారం గంగాధర్‌గారి ప్రత్యేకత. తాను సాహిత్యాన్ని సృష్టించటమే కాకుండా సాహితీ స్రష్టలైన కవులు, రచయితలను ఆహ్వానించి సత్కరిస్తారు. మంచి సాహిత్యము వృద్ధి చేందేందుకు వీరి కృషి నిరుపమానము.

ప్రస్తుత కథా సంపుటిలో ఇంద్ర ధనుస్సులోని 7 రంగుల్లా ఏడు కథలున్నాయి. ఈ ఏడు కథలు ఏడు జీవన సత్యాలను విషదీకరిస్తాయి. కొందరి ప్రేమ రైలు పట్టాల్లా ఎప్పుడూ సమాంతరంగానే పరుగెడుతాయి. దూరానికి అవి ఆ రెండు రైలు పట్టాలు, కలిసినట్టు కనిపించినా నిజానికి అవి విడిగానే ఉంటాయి. అన్ని ప్రేమలు సఫలం కావు. కొందరు నిర్భాగుల యెడ విధి కఠినంగా ప్రవర్తిస్తుంది అని చెప్పే కథ **'సమాంతర రేఖలు'**. తీయ తీయని మాటలతో తీస్తారు సుమంగోతులు.. అందుకని అందరినీ నమ్మవద్దు అని **'ప్రేమ వలలు'** కథ చెబుతుంది. ప్రతి రోజూ పుణ్యక్షేత్రాల, పెళ్ళి ఫంక్షన్‌ల వద్ద, సినిమా హాళ్ళ వద్దపబ్లిక్ గార్డెన్స్ వద్ద, కాలేజీల వద్ద, తారసపడే అందమైన పంచ రంగుల



ప్రతులకు:
దారం గంగాధర్
ప్రశాంతనిలయం,
ఇ.నెం.5–11–121,
డివిజన్–20, యెల్లమ్మగుట్ట వీధి
రైల్వేట్రాక్ దగ్గర,
నిజామాబాద్– 503 001.
సెల్: 98483 84777



చిలకలప వంటి మాయ లేడీల బారిన పడవద్దని హెచ్చరించే కథ **'మాయ లేడీలు'** ఈ పురుషాధిక్య ప్రపంచంలో అభాగినులు ఎందరో ఎన్నో విధాల మోసపోతుంటారు. అప్పు చేయవద్దు. అది తప్పు. కొంగున కట్టుకున్న నిప్పు. కాల్చుతుందని హెచ్చరించే కథ **'అమాయకురాలు'**. జనాభాలో సగం మహిళలే! చదు వుల్లో తెలివితేటల్లో, అన్ని రంగాల్లో పురుషులతో సమంగా పయనిస్తున్నా, జాగ్రత్త అవసరం అని **'అమాయకురాలు'** కథ వివరిస్తుంది. ప్రకృతి వైపరీత్యాలు కొంత వరకు మన స్వాపరాధమే! పంచభూతాలు కన్నెర్ర చేసిన సమయాన నువ్వో పిపీలికంవి. అలాంటి భయానక వైపరీత్యం రాకుండా చూసుకొమ్మని చెప్పే కథ 'తుఫాన్'. మంచి పని చేస్తే అది ఎన్నటికీ వ్యర్థం కాదు, ఏనాడో ఓనాడు నువ్వు ఊహించని ఒక క్షణాన అది నీకు తిరిగి మేలు చేస్తుందని చెప్పే కథ **'ఆపద్బాంధవులు'**. నీతిని బోధించే ఈ కథ మనలో మంచిని ప్రేరేపిస్తుంది. **'తింటే గొడ్డుకు బలం మనిషికి ఉంటే బలం'** అని నిరూపిస్తారు రచయిత. చావుకు దగ్గర పడి చిక్కి శల్యమైపోయిన తండ్రి సేవచేయటం భారమనుకుంటుంది కూతురు చంద్రలేఖ. పసుల కొట్టంలో పడేస్తుంది. అయినా తండ్రి ఉత్తర క్రియలు ఘనంగా జరుపుతుంది. దీని రహస్య మేమిటో తెలియాలంటే పాఠకులకు **'యావ'** కథ చదివితే గాని బోధ పడదు. తెలంగాణ భాష, యాస ఈ కథకు ఓ పెట్టని ఆభరణం. వీరజవాన్ త్యాగాన్ని సేవల్ని సంస్మరించుకుంటూ దేశభక్తిని ప్రేరేపించే కథ **'మేరాభారత్ మహాన్'**. దేశం కోసం చేసిన త్యాగం ఎన్నటికీ వృథాపోదన్న నీతి ఈ కథ చెబుతుంది.

విక్రం చంద్రయాన్–3ని దిగ్విజయం చేసిన శాస్త్రజ్ఞులకు అంకితమీయబడిన ఈ సంపుటిలో దారం గంగాధర్ గారికీ ప్రత్యేకమని చెప్పుకోదగ్గ విషయం కథల మధ్య దొరిలిన కొన్ని మందారం నిజాలు. సూక్తులు.

అక్షర లక్షలు చేసే నిజాలు. కేపిటలిజం కమ్యూనిజం లాంటి ఏ ఇజాలకు పోకుండా వ్రాసిన ఈ నిజాలు.. కలకండ పలుకులు. రచయితలకు అభినందనలు.



– కూర చిదంబరం
సెల్: 8639338675

# గాడిద చేసిన మేలు

కథ



నరసింహపురం లో శరభయ్య అనే వ్యక్తి ఉండేవాడు. అతనికి ఒక కోడి ,ఒక పిల్లి ,ఒక కుక్క పెంపుడు జంతువులు గా ఉండేవి. పిల్లి లోపల తిరుగుచుండేది. కుక్క,కోడి బయట ఉండేవి. అవి ఆయన ఇంట్లో ఎంతో కలసి మెలసి ఉండేవి.

ఇలా ఉండగా ఒకరోజు శరభయ్య ఒక గాడిదను కూడా పెంచుకుందామని తెచ్చాడు. దాన్ని చూసి కోడి కుక్కపిల్లులతో " నేను నా కూతతో ప్రొద్దున్నే మన యజమానిని మేల్కొల్పుతున్నాను "అని అంది . అది విని లోపల ఉన్న పిల్లి " నేను మన యజమాని ఇంట్లో దాచుకున్న ధాన్యపు గింజలకు నష్టం వాటిల్లకుండా ఎలుకలను పారద్రోలుతున్నాను" అని అంది. తర్వాత కుక్క వాటితో " నేను మన యజమాని ఇంట్లో దొంగలు ప్రవేశించకుండా ఇంటికి కాపలాగా ఉంటున్నాను" అని తమ తమ గొప్పతనాన్ని చెప్పాయి. అవి అప్పుడే వచ్చిన గాడిదని చూసి ఎగతాళి చేస్తూ నవ్వాయి. అప్పుడు వాటి మాటలు విన్న గాడిద" నేను రేపటి నుండి మన యజమాని సరుకులు మోసి అతనికి నా శక్తి మేర సాయపడతాను "అని అంది.

ఆ శరభయ్య ఇల్లు అడవికి సమీపంలో ఉంది .ఒక రోజు అడవిలో ఒక కుందేలును ఒక నక్క తరిమింది . అది 'కాపాడండి, కాపాడండి ' అంటూ పరిగెత్తుకుంటూ శరభయ్య ఇంటి వద్దకు వచ్చింది. ఆ కుక్క, పిల్లి ,కోడి చూస్తున్నాయి తప్ప కుందేలుకు ఎలాంటి సాయం చేయలేదు. అప్పుడు గాడిద వెంటనే ఆ కుందేలును తన నాలుగు కాళ్ల మధ్యలో ఉండమని రమ్మని పిలిచింది. అది అలాగే గాడిద వద్దకు వచ్చి దాని నాలుగు కాళ్ల మధ్యన దాక్కుంది. అక్కడికి వచ్చిన నక్క ఈ గాడిదని చూసి భయపడింది . నక్కను చూసి ఆ గాడిద తన వెనుక కాలును పైకెత్తింది. అది తన్నుతుందన్న భయంతో ఆ నక్క వెంటనే అక్కడినుండి పారిపోయింది. ఆ కుందేలు తర్వాత ఆ గాడిదకు ధన్యవాదాలు చెప్పి మరోవైపు వెళ్ళిపోయింది.

అప్పుడు ఆ కుక్క ,పిల్లి ,కోడి " అయ్యో! ఈ గాడిదని చూసి మనం నవ్వి ఎగతాళి చేశాం . కానీ ఇది యజమాని సరుకులను మోయడమే కాకుండా ఆ కుందేలు ప్రాణాలు కూడా కాపాడింది. గాడిదలో ఈ మంచి గుణం ఉన్నట్లు మనం ఇప్పుడే గుర్తించాం. ఈ గాడిద వెనుక కాళ్ళలో చాలా బలం ఉంది. ఏదైనా ఆపద వచ్చినా ఇది సాయం చేస్తుందని మనకు అర్థమైంది. అందుకే ఇతరులను ఎగతాళి చేయరాదు . ఎవరితో ఏ అవసరం ఉంటుందో మనకు ఇప్పుడే తెలియదు . ఆ గాడిద బలం చూసే ఆ నక్క కుందేలు జోలికి పోకుండా పారిపోయింది "అంటూ ఆ గాడిదను ఎగతాళి చేసినందుకు బాధపడి దానితో స్నేహం చేశాయి.



–సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
9908554535

మాతృ దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న రవీంద్రభారతిలో

# షష్టిపూర్తి కలాలకు మాతృవందనం

సాహిత్యాన్ని వేదకాలం నుండి ఎంతో మంది రచయిత్రులు వారి రచనల ద్వారా సమాజానికి అందిస్తూనే ఉన్నారు. కాకపోతే వారికి అప్పట్లో అంతగా గుర్తింపు రాలేదు అనే మాట నిర్వివాదాశం. అయినంపూడి శ్రీలక్ష్మి గారి ఆధ్వర్యంలో అక్షరయాన్ మహిళా రచయిత్రుల సంస్థ ద్వారా ఇప్పటికి మూడు సంవత్సరాల నుండి మాతృదినోత్సవం సందర్భంగా షష్టిపూర్తి కలాలకు మాతృ వందనం జరుపుకుంటు న్నాము. ఇప్పటికి 110 మంది రచయిత్రులను మాతృవందనం ద్వారా సత్కరించుకున్నాము.

ఈ సంవత్సరం 30 మంది రచయిత్రులకు మాతృవందనం జరుపబోతున్నాము. రవీంద్రభారతి వేదికగా 25వ తేదీ 11గం.లకు ఈ కార్యక్రమం జరుగుతుంది. అలుపెరుగక రచయిత్రులు సాగించిన అద్భుత గమనాన్ని గమనించండి. మా ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సీతాస్ చారిటబుల్ ట్రస్ట్, అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు.



-విశ్వైక
జనరల్ సెక్రెటరీ, అక్షరయాన్
9550183143

## వాణి సరోజినీ లక్కరాజు



వయస్సు : 83సం.లు

వీరి తల్లిదండ్రులు పెనుమాక శారదాంబ పిచ్చయ్య గార్లు. వీరి భర్త స్వర్గీయ శ్రీ వెంకటపూర్ణ చంద్రరావు గారు. వీరికి ఐదుగురు ఆడపిల్లలు అందరూ పీజీ చేశారు. మూడవ అమ్మాయి పీహెచ్డీ చేసి సైంటిస్ట్ గా పనిచేస్తుంది.

ఉస్మానియా యూనివర్సిటీలో బిఐ చేసిన వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహార శాఖ ఆఫీసులో సూపరింటెండెంట్ గా పనిచేశారు.

వీరు మానవ సరళి అనే వచన కవితా సంకలనం, సమాజ దర్పణం, సప్త గిరీశు ని శతకం అను రెండు శతకాలను రచించారు.సుందరకాండ శతకం కృష్ణం వందే జగద్గురుం పద్య సంకలనం, సీతారాములపై 30 పద్యములతో పద్యమాలిక ఇవి అముద్రితములువీరు విజయవాడ రేడియో కార్యక్రమాలలో పాల్గొన్నారు.కృష్ణాజిల్లా స్వర్ణోత్సవాలలో వీరికి సన్మానం జరిగింది. శ్రీమతి నరసింహారావు లక్ష్మీదేవి మెమోరియల్ వారిచే విశిష్ట మహిళా పురస్కారం వంటి అనేక పురస్కారాలను వీరు అందుకున్నారు.భావ కవయిత్రిగా బిరుదును అందుకున్నారు.అనేక సాహితీ సమూహాలలో పద్య, వచన కవితా రచనలు చేస్తూ ఉంటారు.

## అద్దంకి లక్ష్మి



వయస్సు: 79సం.లు

రాజమహేంద్రవరంలో జన్మించిన వీరు ప్రస్తుతం నవీముంబైలో ఉంటున్నారు.

బి ఏ ,బి ఈ డి చేసి బాంబే మున్సిపల్ కార్పొరేషన్ లో ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారు.

వీరి తల్లిదండ్రులు శ్రీమతి రత్తమ్మ, శ్రీరామమూర్తి గార్లు. వీరి భర్త వెంకటేశ్వరరావు గారు ఆదాయపు పన్ను శాఖలో జాయింట్ కమిషనర్ గా పనిచేశారు.

కుమారుడు, కుమార్తె విదేశాలలో స్థిరపడ్డారు.

వీరు ఆల్ ఇండియా రేడియో, తెలుగు కేంద్రం, ఢిల్లీలో 4 ఏళ్లు తెలుగులో వార్తలు చదివారు. ఎంప్లాయ్మెంట్ న్యూస్ పేపర్లు నాలుగేండ్ల అనుభవం ఉన్నది.

'కవితా కుసుమాలు' అనే కవిత సంపుటిని వెలువరించారు.

వీరు రచించిన 20 పేరడీ పాటలు వివిధ దినపత్రికలలో ప్రచురించబడ్డాయి. కవితలు, గేయాలు, వ్యాసాలు, నాటకాలు పద్యాలు, గజల్స్, కథలు వంటి అనేక ప్రక్రియలలో వీరు 4000కు పైగా రచనలు చేసి అనేక ప్రశంసా పత్రాలను పొందారు.

వీరి రచనలకు గాను రెండుసార్లు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి పేరు నమోదయింది.

## తాతా కామేశ్వరి



వయస్సు 80. సం.లు

విజయనగరం జిల్లాలో వీరు జన్మించారు. కొన్నాళ్లు రైల్వే లో టైపిస్టుగా పనిచేశారు. వివాహానంతరం వెస్ట్ బెంగాల్లో నివసించారు.

వీరు వెలుగు, అర్పణ, నివేదన అనే మూడు కథా సంకలనాలను, రెండు వంటల పుస్తకాలను వెలువరించారు. వీరి కథలు కొన్ని సంకలనాలలో చోటుచేసుకున్నాయి.

మీరు రచించిన కథలలో 'ఆనంద నిలయం', 'ఆనాటి సినిమా', 'దిక్కుతోచని వేళ' వంటివి మంచి పేరు తెచ్చిపెట్టాయి. వీరు అనేక సన్మానాలను, సత్కారాలను పొందారు.

## డాక్టర్ భమిడిమర్రి కమలాదేవి



వయస్సు 78 సం.లు

వీరు న్యూఢిల్లీలో ఉంటారు. ఎం ఏ, బీఈడీ, ఎంఈడి చేశారు. పిహెచ్డీ లో గోల్డ్ మెడలిస్ట్. యూనివర్సిటీ ఫస్ట్ వచ్చారు. ఈశ్వరి దేవి సహని మెమోరియల్ బహుమతిని, గొలుసు రామానుజమ్మ మెమోరియల్ బహుమతిని అందుకున్నారు.

12 సంవత్సరాలు తెలుగు అధ్యాపకురాలిగా సెయింట్ థెరీసా కళాశాల ఏలూరులో, 20 సంవత్సరాలు ఆంధ్ర పాఠశాల న్యూఢిల్లీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు.

వీరి ముద్రిత రచనలు

తిక్కన భారతం రస పోషణము.

కమల మంజరి కవితా సంకలనం, అమృత వర్షిని డిజిటల్ కవితా సంపుటి, ది డ్రగ్స్ అనే నవలికను తీసుకొచ్చారు.

వ్యాసదశమి, తేనె చినుకులు, కవన గుళికలు వంటి కొన్ని అముద్రితాలు కూడా ఉన్నాయి.

దాదాపు 5 వేల వరకు కవితలు, చిన్న కథలు, వ్యాసాలు పత్ర సమర్పణలు వ్రాశారు.

వీరి రచనలు పేరున్న పత్రికలలోనూ, సంకలనాలలోను ముద్రితమయ్యాయి. అనేక సన్మాన సత్కారాలు అందుకున్నారు.

## రామలక్ష్మి మోచర్ల



వయస్సు: 71సం.లు

మాతాపితురులు: వల్లూరివెంకటలక్ష్మి, శివప్రసాద్ గార్లు. భర్త-శ్రీ M.S.Rao గారు. పిల్లలు: వేణి, వంశీ,విక్రమ్

వీరు తెలుగులో ఎం ఏ, సంస్కృతంలో కోవిద, హిందీలో భూషణ చేశారు.వీరు కథలు, వ్యాసాలు,నాటికలు, గేయాలతో 'అక్షర శిల్పాలు' అనే రచనను, నానీల రచన అక్షర మందారాలు, హాసిక అనే నాటికల సంపుటిని, ఏక వింశతి భక్తి గీతాలను రచించారు.

సుమారు 50 పుస్తకాలకు ముందుమాటలు సమీక్షలు చేశారు. రేడియో, దూరదర్శన్ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

శ్రీ పరాశరి మహిళా సేవా సంస్థకు అధ్యక్షురాలిగా, వయోవృద్ధుల సంక్షేమ సంఘం మహిళా విభాగం కార్యదర్శిగా మరికొన్ని సంస్థలకు ట్రస్టీగా సేవా, సహాయ, సమయ, సలహాలను అందిస్తున్నారు.

వీరు తన రచనలకు గాను వంశి ఇంటర్నేషనల్ అవార్డు ,నందమూరి తారకరామారావు అవార్డును, సోషల్ వర్క్ కు గాను మల్లాది సుబ్బమ్మ, మదర్ తెరిసా ఇందిరాగాంధీ, మొదలగు అవార్డులను అందుకు న్నారు. సంఘహిత, అమ్మమనసు వంటి బిరుదులను పొందారు.

## డా. పి. చిరంజీవినీ కుమారి



వయసు 83 సంవత్సరాలు

వీరి భర్త శ్రీ పిఎస్ శర్మ గారు

శర్మగారు రచయిత, స్వాతంత్ర్య సంగ్రామంలో తూర్పుగోదావరి గ్రంథాన్ని రచించారు.

చిరంజీవిని గారు బిఏ తెలుగు లో యూనివర్సిటీ స్వర్ణ పథకాన్ని అందుకున్నారు. ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ లో బిఈడి చేశారు. ఇంగ్లీష్ లిటరేచర్ ఫిలాసఫీ లలో ఎంఏ చేశారు. 'ఎథికల్ వాల్యూస్ ఇన్ వాల్మీకి రామాయణ' లో పీహెచ్డీ చేశారు.

?? వీరు ఎ యు పి జి సెంటర్ ఫౌండర్ మెంబర్ గాను, భారతీయ విద్యా భవన్ ఆఫ్ మేనేజ్మెంట్ కోర్స్ కి డైరెక్టర్ గాను, ఏపీ స్టేట్ ప్రైవేట్ కాలేజెస్ మేనేజింగ్ అసోసియేషన్ కి ఆర్గనైజింగ్ సెక్రటరీగాను, వర్కర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ లైబ్రరీ కాకినాడ కు ప్రెసిడెంట్ గాను పనిచేశారు.

ఐడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్ అండ్ సైన్సెస్ లో అధ్యాపకురాలుగా 40 సంవత్సరాలు చేసారు. అందులో 16 సంవత్సరాలు ప్రిన్సిపల్ గా కూడా సేవలందించారు.

స్వాతంత్ర సమర చరిత్ర పరిశోధనా సంస్థ వంటి కొన్ని సంస్థలకు ప్రెసిడెంట్ గాను, శ్రీ వేణుగోపాల సంస్కృత ప్రచార సభ, జిల్లా గ్రంథాలయ సంఘం సంస్థలకు సెక్రటరీ గాను, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం గోదావరి, యూనివర్సిటీ సాధన సమితి అసోసియేషన్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ వంటి సంస్థలకు వైస్ ప్రెసిడెంట్ గానూ ఇంకా పలు ప్రముఖ సంస్థలలో మెంబర్ గాను సేవలను అందించారు.

తెలుగు కవితలకు సంబంధించి మూడు పుస్తకాలు వెలువరించారు. రష్యాలోని రచయిత్రులను గురించి లేత మందారాలు-రక్తసింధూరాలు అనే రచన చేశారు. ఇంకా ఆర్మీనియా కథలు, తూర్పుగోదావరి జిల్లా చరిత్ర సంస్కృతి వంటి రచనలు, గోదావరి కథలు అలలు అనే కథల సంకలనం, సామాజిక మరియు స్త్రీల అంశాలకు సంబంధించి 80 వ్యాసాలు రాశారు. దాదాపు 22 ప్రసంగాలు చేశారు.

ప్రస్తుతం ఐడియల్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గా వ్యవహరిస్తున్నారు.

## జి. సత్యవాణి



వయస్సు 74సం.లు

ఆంధ్ర యూనివర్సిటీలో ఎంఏ, బీఈడీ చేశారు.

వీరి ప్రచురిత గ్రంథాల వివరాలలోకి వస్తే ఆంధ్ర పత్రికలో ప్రచురితమైన వ్యాసాలను మనసులు పేరిట ప్రచురించారు. కలకత్తాలో అరవిందుల వారి రచనలకు ప్రభావితురాలై వారి రచనలను "అరవిందుల కావ్యం" గా అనువదించారు.

సావిత్రి పై వచ్చిన రచన "డాన్ టు గ్రేటర్ డాన్" ను తెలుగులోకి "ఉషోదయం నుంచి మహోదయం వరకు" గా అనువదించారు. "శ్రీమాతా అరవిందుల జీవితం" అను వీరి రచనను ఎమెస్కో వారు ప్రచురించారు. సావిత్రి సత్యవంతుల కథను ప్రత్యేకంగా తీసుకొని రాయబడిన 24,000 వాక్యాల మహాకావ్యం సావిత్రి. ఇందులో మానవ పరిణామం, ఆధ్యాత్మికత, యోగం పొందుపరచబడ్డాయి.

శంకర పాదుల సుదీర్ఘ కవిత "లవ్ అండ్ డెత్" ని 'ప్రేమ మృత్యువు'గా అనువదించారు.

## డా. తన్నీరు జయప్రద



వయసు :77సం.లు

తల్లి తండ్రి పేర్లు శ్రీమతి పుష్ప వేణి శ్రీ వెంకట కృష్ణ ఆనంద య్య గారు .భర్త శ్రీ కాసా ప్రభాకరరావు గారు

వీరు తెలుగులో, సైకాలజీలో ఎంఏ చేశారు. ఎల్.ఎల్.బి, పిహెచ్డి చేశారు. వీరేశలింగం గారి రచనలలో వివిధ వ్యవస్థలు వీరి సిద్ధాంత గ్రంథము.

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల రాజమహేంద్ర వరంలో తెలుగు శాఖలో రీడర్ గా పదవీ విరమణ చేశారు. తర్వాత 13 సంవత్సరాలు మానస ఆసుపత్రిలో సైకాలజిస్ట్ గా సేవలను అందించారు. వీరి రచనలు వ్యాసాలు, కవితలకు సంబంధించి 10కి పైగా పుస్తకాలు వెలుపడ్డాయి.అష్టావధానాలలో కవి సమ్మేళనాలలో తరచూ పాల్గొంటారు.స్థానికంగానే కాక కలకత్తా ఆంధ్రా అసోసియేషన్ వంటి పలు సంస్థలచే అతిథిగా ఆహ్వానింపబడి సత్కరించబడ్డారు.

## డా. ఉషారాణి కోగంటి



వయస్సు 74 సం.లు

డా. ఉషారాణి గారు ఎంఎస్సీ, ఎంఈడి చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పిహెచ్డి పట్టా పొందారు.కేంద్రీయ విద్యాలయ సంఘటన్ చెన్నై రీజియన్ లో వీరు ప్రిన్సిపాల్గా, అసిస్టెంట్ కమిషనర్గా 33 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి చెన్నై రీజినల్లో పదవి విరమణ పొందారు.వీరి తల్లిదండ్రులు కీ.శే. కోగంటి నరసింహారావు, రాజ్యలక్ష్మి గార్లు. భర్త.కీ.శే.దాసరి సుబ్బారావు గారు ఆంగ్ల అధ్యాపకులు.

ఆల్ ఇండియా రేడియోలో వీరు రాసిన 'రైలు చెప్పిన కథ' నాటిక అప్పటి విద్యార్థులచే ప్రదర్శింపబడింది .

వీరు "ఉషోదయ సాహితీ కిరణాలు" అనే కవితా సంపుటిని వెలువరించారు.ఇప్పటివరకు దాదాపుగా 1500 వరకు కవితలు, 15 కథానికలు, 10 వ్యాసాలు రచించారు. వీరి కవితలు పలు సంకలనాలలో వెలువడ్డాయి.పంచపదులు, గేయాలు వంటి ఇతర సాహితీ ప్రక్రియలలో కూడా వీరు రచనలు చేశారు. పలు సాహితీ సంస్థల నుండి అనేక పురస్కారాలను, బిరుదులను సత్కారాలను అందుకున్నారు.

## డా. పద్మావతి పులిమి



వయస్సు: 75 సం.లు

సత్తెనపల్లి, గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లో పుట్టినవీరు హిందీ లిటరేచర్ లో MA, B.Ed చేశారు. తెలుగు విశారద, న్యూట్రిషన్ కోర్సులు చేశారు.

ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్ గా 35 సంవత్సరాల అనుభవం ఉంది. ఆకాశవాణి హైదరాబాదు వారు, హిందీ కవుల గురించి వీరు రాసిన వ్యాసాలు ప్రసారం చేశారు. పలు పత్రికలలో వీరి వ్యాసాలు ప్రచురితమయ్యాయి.వీరు 2000 పైగా తెలుగు కవితలను,300 కు పైగా హిందీ కవితలను వ్రాశారు. నానీలు, హైకులు, సున్నితాలు వంటి పలు ప్రక్రియల్లో రచనలు చేశారు.

వీరి ముద్రిత రచనలు అమృత ధారలు (తెలుగు కవితా సంకలనం), దివిటీలు (లఘు కవితా సంకలనం), జీనే కా నామ్ జిందగీ (హిందీ కవితా సంకలనం)

ముద్రిత అనువాదాలు

500 నీతి వ్యాసాలను హిందీ నుంచి తెలుగులోకి అనువదించి గాయత్రి పరివార్ సంస్థకు అందించారు.మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత గాధను, నవయాన బౌద్ధులు, శివాజీ చరిత్రను హిందీ నుంచి తెలుగులోకి అనువదిం చారు. ఇంకా పలు కావ్యాలను తెలుగు నుండి హిందీలోకి అనువదించారు.వీరు ద్విభాష రచయిత్రి గా పేరుగాంచి అనేక సన్మానాలు, సత్కారాలు, బిరుదులు పొందారు.

## జంధ్యాల కుసుమ కుమారి



వయసు 71సం.లు

వీరు తెలుగులో ఏం.ఏ చేశారు.వృత్తిరీత్యా సచివాలయంలో సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు "అఖిలం మధురం" రచన ద్వారా మహాప్రభు వల్లభాచార్యుల చరిత్రను వెలువరించారు. పంచ సహస్రావధాని జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి గారి జీవన సాహిత్యము, విద్వన్మణి అనే రచన చేశారు.

తెలుగు వెలుగు, మూసి, సుపదా, ఋషిపీఠం వంటి సంచికలలో వీరి వ్యాసాలు వెలువడ్డాయి.సచివాలయం చేతన సాంస్కృతిక సంస్థ నిర్వహించిన అభివృద్ధి సమ్మేళనాల్లో పాల్గొన్నారు.తిరుపతిలో సంస్కృత విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, కాకినాడలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల కవి సమ్మేళనంలో సత్కారాలు పొందారు. లండన్ లో తెలుగు సాంస్కృతిక సంస్థ తాళ్ వారు నిర్వహించిన బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి శతావధానంలో అవధాన అంశాలలో పాల్గొన్నారు.

## మద్దాళి నిర్మల



వయస్సు 73సం.లు.

వీరు కృష్ణాజిల్లా విజయవాడలో ఉంటారు.

వృత్తిరీత్యా ఆదాయపు పన్ను శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2011 డిసెంబర్లో పదవీవిరమణ చేశారు.

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురితమైన మొదటి కథ "ఇది ప్రశ్న, ఏది జవాబు" తో మొదలైన వీరి రచనా ప్రస్థానం అనేక పత్రికలకు విస్తరించింది.

అనేక కథలకు బహుమతులు కూడా వచ్చాయి.

కథల పోటీ ఫలితాలలో వీరి పేరు లేకుండా ఉండదు.

వీరు 'క్షమయా ధరిత్రి' అనే పేరుతో 2012లో ఒక కథా సంపుటిని విలువరించారు.

వీరు ప్రధానంగా కథా ప్రక్రియనే అనుసరిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు కవితలు వ్యాసాలు కూడా వ్రాస్తుంటారు. అనేక ప్రముఖ సంస్థల చేత సన్మానాలను, సత్కారాలను పొందారు.

## లింగమనేని సుజాత



వయస్సు 80 సం.లు.

కృష్ణాజిల్లా దొండపాడులో పుట్టిన వీరు ప్రస్తుతం చెన్నైలో ఉంటున్నారు.తల్లిదండ్రులు కీ.శే. అనసూయ, తుమ్మల రామారావు గార్లు.

భర్త డా. లింగంనేని బసవ శంకర రావుగారు. MA, PhD. చేసారు. చెన్నైలోని రాజధాని కళాశాలలో తెలుగు ఆచార్యులుగా పనిచేశారు. సుజాత గారు కథలు, కవితలు, వ్యాసాలు రాస్తుంటారు.

ఇప్పటి వరకు 90కథలు వ్రాశారు.

ఆకాశవాణి చెన్నై కేంద్రం నుండి ప్రసారమైనవి 12 కథలు, శ్రీ వాసవిమిత్రలో ప్రచురితమైనవి 22 కథలు,మరో 40కథలతో "సుజాత కథలు" అనే పుస్తకం 2020 లో ప్రచురించారు. అనంతరం "మనిషి కథలు" అనే పుస్తకం ప్రచురించారు. వివిధ వాట్సాప్ సమూహాలలో వివిధ అసోసియేషన్స్ లలో చెప్పబడిన కథలతో మరో పుస్తకాన్ని తీసుకురాబోతున్నారు.

## ప్రొ. మాదిరెడ్డి అండమ్మ



వయస్సు 72సం.లు

చదువుల తల్లికి పర్యాయపదం ఆచార్య మాదిరెడ్డి అండమ్మ. అండమ్మ గారు నల్గొండ జిల్లా మునుగోడు లోని కొరటకల్ అనే గ్రామంలో జన్మించారు. ఆరో తరగతి వరకే గ్రామంలో ఉండటంతో ఏడు ఎనిమిదవ తరగతులు హైదరాబాదులో చదివారు. పదవ తరగతి తర్వాత వివాహమైంది. వీరి చదువుకోవాలనే తపన వివాహనంతరం మూడు సంవత్సరాల డిగ్రీను ఒకేసారి ప్రథమ శ్రేణిలో పాస్ అయ్యేలా చేసింది. అటు తర్వాత ఎంఏ, ఎం.ఫిల్ చేశారు. ఫీల్డ్ వర్కర్ గా ఉద్యోగం వచ్చింది నాయని కృష్ణకుమారి, బిరుదు రాజు రామరాజు వంటి దిగ్గజాలతో కలిసి పని చేశారు. తెలుగు భాషా వికాసం కోసం ఆణిముత్యాలు, అరుణ కిరణాలు, గ్రామదేవతల పూజాద్రవ్యాలు వంటి గొప్ప గ్రంథాలు రచించారు. అంతేగాక 200 గ్రామాలు పర్యటించి తెలుగు భాషా పదాలు, మాండలికాలు, వ్యావహారిక పదాలు, తాళపత్ర గ్రంథాలను సేకరించిన గొప్ప పరిశోధకురాలు వీరు. వారి కృషికి గుర్తింపుగా ఎన్నో అవార్డులు రివార్డులు వరించాయి.

వీరి వద్ద ఎందరో పరిశోధక విద్యార్థులు పిహెచ్డి పట్టాలను సాధించారు. నిర్మొహమాటం, నిర్మల మనస్తత్వం, సమయపాలనకు వీరు ప్రతీక. ఒక సందర్భంలో ఎన్నికల్లో ఏకంగా ఎన్టీఆర్ పై పోటీ చేశారు. పోరాట పటిమ లో నాటి రుద్రమ్మ నేటి అండమ్మ.

## శ్రీమతి కె శ్రీదేవి



వయస్సు

వీరు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఏం ఏ చేశారు. 'ఆధునిక కవులు-కృష్ణశాస్త్రి సౌందర్య దృష్టి'లో ఎంఫిల్ చేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో ప్రాచీన తెలుగు కావ్యాలలో విఫల మనోరథ స్త్రీ పాత్రలు విషయం పై పిహెచ్డీ చేశారు.

వృత్తి రీత్యా నంద్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రోపన్యాసకురాలిగా పనిచేశారు. 2005వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారిచే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ప్రముఖ దినపత్రికలలో 50కి పైగా సాహిత్య వ్యాసాలు రాశారు.

రచనల విషయానికి వస్తే కావ్యకాదంబిని అనే కవితా సంపుటిని, ఆనంద దీప్తి అనే వ్యాస సంకలనాన్ని, అక్షరం నా ఆయుధం, శిఖరాలు, జీమూత వాహనుడు, వసంత సేన వంటి 17 వ్యాస సంపుటులను వెలువరించారు. 2011లో స్వాప్నిక శిల్పాలు అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చారు. 16 కథలు ,33 నవలలు ప్రచురించారు. 25 సాహిత్య వ్యాసాలను రేడియో కొరకు రాశారు. వీరు రాసిన కవితా సంకలనం పై ఒకరు ఎంఫిల్ పట్టాను పొందారు.

## ఎం మృదుభాషిణి



వయస్సు: 73సం.లు

వీరి తల్లిదండ్రులు మహంతుశ్యామల, శశిభూషణరావుగార్లు.

అత్తమామలు వేరుపండ రుక్మిణమ్మ, రాంబాబు గార్లు.భర్త వేరుపండా గౌరీ శంకర్ రావు గారు

పిల్లలు శైలజ , కిషోర్ .

బి.ఎస్.సి., బి.ఇ.డి. చేసిన వీరు

ఎం.పి.పి. స్కూలు వి.టి. అగ్రహారం; విజయనగరం లో ఉపాధ్యాయురాలుగా పనిచేశారు.

ఇక రచనా వ్యాసాంగం విషయానికి వస్తే.. దాదాపుగా ఆధ్యాత్మిక రచనలే చేశారు.

నవవిధభక్తి మార్గాలు,రామాయణం-పాత్రల సౌశీల్యం, శ్రీహరి అవతారాలు వంటి నాలుగు పుస్తకాలను ప్రచురించారు. సీడీల రూపంలో గీతా గానామృతం మరియు హరిహరాదులకు సంకీర్తనలు108 పాటలు, ఎనిమిది సిడీలలో ఒక్కొక్క దానిలో 9 పాటలు రచించారు. శ్రీకృష్ణ శతక పద్యాలను తాత్పర్య సహితంగా భాగవత కథా వివరణలతో ప్రతి పాఠశాలకు ఒకటి అందించాలని ప్రయత్నం చేస్తున్నారు

## మాలా కుమార్



వయస్సు 73 సం.లు

మాల కుమార్ గా మనకి పరిచయమైన వీరి పేరు కమల పరచ.

మాడపాటి కృష్ణమూర్తి గారు సీతాదేవి గారు వీరి తల్లిదండ్రులు. వీరి ఏమండీ గారు మేజర్ పరచ ప్రభాత్ కుమార్ గారు. రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్. పిల్లలు సంజ్యోత్, బిపిన్.

మాలా కుమార్ గారు చైల్డ్ డెవలప్మెంట్ లో పిజి డిప్లమో చేశారు. బొంబాయిలో బ్యూటిషన్ కోర్స్, కంప్యూటర్ కోర్సు చేశారు. 20 సం.లు బ్యూటీ పార్లర్ నడిపారు

వీరికి నాలుగు యూట్యూబ్ చానల్స్, సాహితీ అనే బ్లాగు ఉన్నాయి.వీరి రచనలు 'ఏమండీ కథలు', 'నీ జతగా నేనుంటాను' కథల సంపుటి. 'నులివెచ్చని గ్రీష్మం' దయాస్పోరా నవల, నేను నోచిన నోములు.ఎన్నో పుస్తక సమీక్షలు చేశారు. వీరి కథలు 'నీ జతగా నేనుండాలి', 'మా ఆయన బంగారం' ఉత్తమ కథలుగా పాఠకుల మనసులను చూరగొని అవార్డులు అందించాయి.

# మూగబోయిన శబ్దం

-పద్దం అనసూయ

2003లో రాసిన కథ

**స్కూల్ నుండి ఇంటికి వచ్చి బడలిక తీర్చుకుంటుండగా తలుపు కొట్టిన శబ్దం వినిపించింది. తలుపు తీస్తే ఎదురుగా పెద్దయ్య, బాగా అలసి పోయినట్టున్నాడు. గతంలోలాగా లేదు ముఖం నిండా ముడతలు కనిపిస్తున్నాయి. కుటుంబ భారాన్ని మోసే కొడుకు చనిపోవడంతో మరింత కుంగిపోయాడు. వచ్చి కూర్చున్నాడన్న మాటే గాని మనసు ఇక్కడ లేదు.**

'పెద్దయ్యా! ఆరోగ్యం ఎలా ఉంది?' అన్నాను ఆయన పక్కన కూర్చుంటూ..

"శానా కష్టంగున్నది బుజ్జా' కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి.

ఎనభై సంవత్సరాలు దాటినా ఏనాడూ ఆసుపత్రి ముఖం చూడనివాడు కొడుకు మరణంతో మానసికంగా తీవ్రంగా కుంగిపోయినట్టున్నాడు. లోకం శోకమంతా రూపుకడితే ఎలా వుంటుందో అలా వున్నాడు.

'ఎక్కడి నుండి వస్తున్నావు?" టీ ఇస్తూ అడిగాను.

'తీతు గుంపు నుండి వచ్చి రెండు రోజులైంది. పెద్దోడి కర్మ గురించి అందరికి చెప్పాలి కద. అన్ని ఊర్లు తిరిగి పొద్దున్నే మీ నాయన కాడికి వచ్చిన' అన్నాడు టీ తాగుతూ.

మా నాయనది కూడా తీతుగుంపే. ఇల్లరికం వల్ల పూసుగూడెంలో స్థిరపడ్డాడు. పెద్దయ్య మాత్రం అక్కడే ఉన్నాడు.

ఇంగపోతాబుజ్జా, మల్ల పూసుగూడెం పోనాల అంటూ లేచాడు.

'ఐనా నువ్వెందుకు తిరగటం, చిన్నన్న ఉన్నాడుగా' అన్నాను.

'వాడు సక్కంగుంటే ఇంగ లేందేముంది? ఆదివారం కర్మకూడా' అన్నాడు.

'కర్మరోజు రమ్మని డోలోళ్ళకు కబురు చేశారా?'

ఏ విషయం చెప్పకుండానే 'పోతా' అంటు బైల్దేరాడు.

అప్పటి నుండి మనసంతా తీతుగుంపులో మొదటిసారి చూసిన డోలోళ్ళ చుట్టూ తిరుగుతుంది. మా కుటుంబంలో కాస్త చదువుకుని ఉద్యోగం సంపాదించుకున్న మొదటి ఆడపిల్లను నేనే. టీచర్ ఉద్యోగం వచ్చి పాల్వంచలో స్థిరపడ్డ తర్వాత తీతుగుంపు వెళ్ళటం బాగా తగ్గిపోయింది. ఇంటర్‌లో ఉన్నప్పుడు చివరిసారి వెళ్ళాను. అప్పుడే డోలోళ్ళతో పరిచయమైంది. ఆ జ్ఞాపకాలు నేటికీ సజీవంగా ఉన్నాయి.

తీతుగుంపు చుట్టూ ఎక్కడ చూసినా ఎదురుపిడెంవనాలే దానికి తోడు దట్టమైన అడవి. రావాలన్నా పోవాలన్నా కాలిబాటే ఉండేది.

దామెరాకుపొద్దు మోహరించే సమయానికి ముగ్గురు వ్యక్తులు డోళ్ల భుజానికి తగిలించుకుని గుంపులోకి ప్రవేశించాలి. ఆ రోజు మామయ్య కర్మ, ఆ ముగ్గురిలో ఒకతనికి అరవై ఏళ్ళుంటాయి. అతని చూపు లేడిపిల్ల చూపులా ఉంది. అతను మాట్లాడుతుంటే గొంతులో నుండి జలపాతాలు హోరు వినిపిస్తున్నట్టుగా ఉంది.

**వెదురు బొంగుకు వేలాడదీసిన జోలెలో నడివయసు వ్యక్తి ఒళ్ళంతా రక్తంతో తడిసిపోయింది.**

చాలా గంభీరంగా, ఏదో తెలియని ప్రత్యేకత కనిపిస్తుంది. సరాసరి మామయ్య వాళ్ళ ఇంటి ముందు నిల్చున్నారు.

ఇంట్లో ఆడవాళ్ళు డోళ్ళకు పసుపు, కుంకుమరాసి వాళ్ళను లోపలికి తీసుకెళ్ళారు.

గాంధారీ వేళైంది...

ఇక డోలు వాద్యం మొదలైంది. ఆ శబ్దం గుంపులో ప్రతిధ్వనిస్తుంది. ఇద్దరు డోలు కొడుతుంటే మూడో వ్యక్తి ఇంటిలోపల కర్మకు సంబంధించిన పనులను పర్యవేక్షిస్తున్నాడు.

నిలువెత్తు మనిషి వయసు అరవై దాటినా వృద్ధాప్య ఛాయలు కనిపించటం లేదు. వెడల్పైన ముఖం, ఉంగరాల జుట్టు. సహజ సిద్ధంతా అబ్బిన గంభీరత, చురుకైన చూపులు కర్మ జరిపించడంలో పండిపోయిన వాడిలా ఉన్నాడు.

పేరు అడిగితే నవ్వుతూ నా తలమీద చెయ్యివేసి నిమురుతూ 'కన్నప్ప' అన్నాడు. గదిలో ఓ మూల నిలబడి అక్కడ ఏం చేస్తున్నారో చూస్తున్నాను. అలికిన గోడ మీద సున్నం, పసుపుతో అనల్‌పేన్లు గీసారు. నేలపై జొన్నలు పోసి ఆనముంత నిలబెట్టారు. బైట గాబునిండా పసుపు నీళ్ళు కలిపి, వాటితో మంచం పట్టిన వాళ్ళకు స్నానం చేయించాడు. డోళ్ళ శబ్దానికి కొందరు మహిళలు పూనకాలతో ఊగిపోతున్నారు. ఆ పూనకాల మధ్యనే డోలు పెద్ద కన్నప్ప ఆనల పేన్లకు కోడిని బలి ఇప్పించాడు. కన్నప్ప కోడి పేగులు, గుండెను కాల్చి ఐదు భాగాలుగా విభజించాడు. ఒక భాగాన్ని ఆనల పేన్ల దగ్గర, రెండో భాగాన్ని గడపకు అటూ ఇటూ ఉంచాడు. ఒక దాన్ని ఇంటి చూరులో పెట్టాడు. మరోదాన్ని ఇంటిపైకి విసిరేశాడు. బలి ఇచ్చిన కోడిని వండి డోలోళ్లకు పెట్టి తర్వాత గుంపు పెద్దలు తిన్నారు.

సరిగ్గా అర్ధరాత్రి డోలు కన్నప్ప 'పూర్భం' గానం చెయ్యటం ఆరంభించాడు. అతని గానానికి గుంపు గుంపంతా పారవశ్యంలో మునిగితేలింది. కోయజాతి ఎలా పుట్టింది? చనిపోయిన వ్యక్తికి ఆ ఇంటి పేరు ఎలా వచ్చింది? అతనికి మిగతా ఇంటి పేర్ల వాళ్ళు ఏ వరుస అవుతారో గాన రూపంలో వివరిస్తున్నాడు. కోడిజాము వరకు అలా గానం చేస్తూనే ఉన్నాడు. అతనలా గొంతెత్తి 'పూర్భం' గానం చేస్తుంటే కోయజాతి తన మూలాల్ని మననం చేసుకుని మురిసిపోయింది. కర్మ పూర్తయ్యాక డోలు కన్నప్ప వెళుతుంటే కోయల పురాణం, ఆచార వ్యవహారాల్ని భుజాన మోస్తూ, కోయ జాతికి చిటికెన వేలు అందించి నడక నేర్పే ఆలంబన వెళ్ళి పోతున్నట్లుగా అనిపించింది.

బొమ్మెత్తు వేళ..

దట్టంగా మంచు, ఆ మంచులోనే తీతుగుంపు వైపు నడుస్తున్నాను. అడవి మధ్య నుండి ఇప్పటికీ అదే కాలిబాట! కనీసం గంట ప్రయాణం. గుంపు కూడా ఈ కాలిబాట మాదిరిగానే ఆ ఎదురుపిండాల వనాల మధ్య అలాగే ఉందా?! చాలా కాలం తర్వాత అడవిలో నడవటం గత జ్ఞాపకాల ఒక్కొక్కటి గుర్తొస్తున్నాయి. గాలికి ఊగినప్పుడల్లా చెట్ల రాపిడికి 'కిర్రు'న శబ్దం వస్తుంది. కారంగా చెట్టు మీద ముకుజారుడు పిట్టొకటి 'టకటక'మని ముక్కుతో పొడుస్తున్నది. ఆ అడవిలో ఒక్కదాన్నే ఉన్నానని ఫీలింగ్ వల్లేమో- ఏదో తెలీని భయం. ప్రకృతి నుండి విడిపోయాక అడవే కాదు- అక్కడి ప్రతిశబ్దం భయపెడుతుందని మొదటిసారిగా అనుభవంలోకి వచ్చింది.

నెక్కర పండ్ల చెట్టు కనిపించేసరికి నోరు లాలజలంతో నిండిపోయింది. పచ్చటి బుల్లి బుల్లి ఆకుల మధ్య చిలకముక్కులాంటి ఎర్రటి పండ్లు నోరూరిస్తున్నాయి. కొన్ని కోసుకుని తింటూ.. నడుస్తున్నాను. దూరం నుండి పది మంది వేగంగా నడిచి వస్తున్నారు. ఎవర్నో జోలెలో మోసుకొస్తున్నట్టుంది. వాళ్ళు ఒకరి తర్వాత ఒకరు జోలెమోస్తూ శక్తి కొద్దీ పరిగెత్తుకొస్తున్నారు. దగ్గరికొచ్చాక చూస్తే, వెదురు బొంగుకు వేలాడదీసిన జోలెలో నడివయసు వ్యక్తి ఒళ్ళంతా రక్తంతో తడిసిపోయింది. బాధతో విలవిల్లాడుతున్నాడు. కాళ్ళకు, చేతులకు కండలు తెగి వేలాడుతున్నాయి. చూడగానే ఒళ్లు జలదరించింది.

'ఏమైంది? అన్నాను కంగారుగా..

'ఎలుగ్గొడ్డు కొట్టింది' అంటూనే వేగంగా మోసుకుపోతున్నారు.

మధ్యసిత్రం వేళకి తీతుగుంపుకు చేరుకున్నాను.

ఒకప్పుడు చూసిన ఎదురుపిడెం వనాలు ఇప్పుడులేవు. చిన్నప్పుడు 'పిల్లంగోవి కావాలి పెద్దయ్యా' అంటే 'పిల్లంగోవి కాదే పిచ్చిదానా.. 'తీతు' అనాలి అని కోయభాషలో చెప్పాడు. గుంపులో అప్పటికీ ఇప్పటికీ పెద్ద తేడా కనిపించలేదు. టీవీల ఊసే లేదు. అప్పట్లో ఆడుకున్న అడవి మామిడి చెట్టు అలానే ఉన్నాయి. కొన్ని చోట్ల ఇంటి గోడలు అలికి సున్నం నీళ్ళతో వేసిన బొమ్మలు కనిపిస్తున్నాయి. నన్ను చూడగానే పెద్దయ్య ఎదురొచ్చి చేతిలో బ్యాగు అందుకుని లోనికి తీసుకెళ్ళాడు. వరండాలో కూర్చున్న పెద్ద వదినె నన్ను చూసేసరికి దుఃఖం ఆపుకోలేకపోయింది.

అన్నయ్య జ్ఞాపకాల్ని తలుచుకుని గుండెలు బాదుకుంటుంది. నేనే ఊరడించి మంచినీళ్ళు తాగించాను. అక్కడ పరిస్థితి చూశాక నాక్కూడా

**మతమే లేని కోయ జాతిలోకి మతం వేరు పురుగులా ప్రవేశించిందన్నమాట!**

ఏడుపు ఆగటం లేదు. వదినె ఏడుస్తుటే పిల్లలు ఇద్దరూ ఆమె పక్కనే కూర్చుని దిగాలుగా చూస్తున్నారు. వాళ్ళను చూస్తుంటే కడుపు తరుక్కుపోయింది.

'ఎప్పుడు బైల్దేరినవో ఏందో.. కొంచెం బువ్వతిను తల్లీ' అన్నాడు పెద్దయ్య.

ఆకలిగా లేదు పెద్దయ్యా' అన్నాను.

ఇంట్లో వాళ్ళు అందరూ కనిపిస్తున్నారు. ఒక చిన్న అన్నయ్యతప్ప.

అవును.. చిన్నన్నయ్య ఏడీ?" అన్నాను పెద్దయ్యతో.

'ములకలపల్లి పోయిందు సేవడివేళకివస్తదు'.

'డోలోళ్ళ గురించా?'

'ఏమో.. అది మీ చిన్నన్నకే ఎరక, వస్తదుగ వాడ్నే అడుగు' అంటూ వెళ్ళిపోయాడు.

గుంపు పెద్దలు ఇటువైపు కనిపంచడం లేదు చుట్టుపక్కల వాళ్ళురాంటంలేదు. ఇంట్లో ఎవరికి వాళ్ళు గంభీరంగా ఉంటున్నారు. సేవడి వేళ అయింది. సరిగ్గా అప్పుడు వచ్చాడు చిన్నన్నయ్య. ఆయన వెనకాలే మరో వ్యక్తి. భుజానికి సంచి తగిలించుకుని ఉన్నాడు. అతను పందిరి కింద మంచంలో కూర్చున్నాడు. అతన్ని చూసే సరికి పెదనాన్న ముఖంలో తీవ్రమైన అసహనం కనిపిస్తున్నది.

'చిన్నోడా.. మీ సెల్లి ఎందో అడుగతంది' అన్నాడు నావైపు చూపిస్తూ..

'ఏంటి' అన్నట్లు చూశాడు చిన్నన్న.

'అదే.. డోలోళ్ళు ఇంకా రాలేదు..' నా మాట యింకా పూర్తికాకుండానే 'వాళ్ళు రారు' అన్నాడు సీరియస్‌గా.

రారా?! మరి కర్మ ఎవరు చేస్తారు?! అంతా అయోమయంగా ఉంది. చిన్నన్న అలా మాట్లాడేసరికి పెద్దయ్య కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

మళ్ళీ అన్నయ్యే జోక్యం చేసుకుని 'నేను మతం తీసుకున్నాను' అన్నాడు.

అప్పుడు కనిపించింది మెడలో సిలువ!

అంతే.. ఒక్కసారిగా నిర్ఘాంతపోయాను.

మతమే లేని కోయ జాతిలోకి మతం వేరు పురుగులా ప్రవేశించిందన్నమాట!

ఇక డోలోళ్ళు చెప్పే 'పూర్భం'కు కాలం చెల్లినట్టేనా?

ఆలోచిస్తూ వెనక్కి తిరిగి చేస్తే

మంచం మీద కూర్చున్న కొత్త వ్యక్తి తెల్లగౌను తొడుక్కుని.. చేతిలో బైబిల్ పట్టుకుని ప్రార్థన చేయడానికి సిద్ధంగా ఉన్నాడు.

అక్కడి నుండి నన్నెవరో బలవంతంగా బైటికి గెంటుతున్నట్టు అనిపించింది.

అప్పటికే పెద్దయ్య నడిరోడ్డు మీద నిలబడి వున్నాడు శోక సముద్రాన్ని గుండెల్లో దాచుకొని..

*(జ్వలిత సంపాదకత్వంలో వెలువడిన "ఖమ్మం కథలు" నుండి...)*

---

నాటి తరం వారి కథలు నేటి తరానికి

కథల వంతెన

# సామాన్యుడి స్వప్నం

-దీప్తి, సెల్: 9059881131.

2001లో రాసిన కథ

అర్ధరాత్రి హాయిగా నిద్రపోతున్న సునందను సుబ్రమణ్యం తట్టిలేపి మరీ కూర్చోబెట్టాడు ఆవలిస్తూ సగంకళ్లు తెరచి మంచానికి చతిగిలపడి కూర్చుని, "అర్ధరాత్రి మద్దెల దరువేంటి బాబో" అంది.

"సుందు.. సుందు.. మరే.. నాకో కలొచ్చింది. అది వింతగా విచిత్రంగాఉంది. నాకేం అర్థమైచావట్లేదు, నీకు చెప్తా కాస్త దానర్థం చెప్పవూ" అన్నాడు.

"ఇదెక్కడి గోల, నువ్వు సుబ్బరంగా నిద్రపోయి కలల అర్థం చెప్పమంటూ నా నిద్ర చెడగొడతావా ఇదేం బాగాలేదుగాని పడుకో" అంటూనే రకీమని తను పడుకుంది.

సుబ్రమణ్యం పట్టువదలని విక్రమార్కుడిలా సునందను మళ్లీ మళ్లీ లేపుతూనె ఉన్నాడు. అతని పట్టుదల గురించి తెలిసిన సునంద ఈసారి

**కాలం ఎవరికోసమూ ఆగదుకదా రాత్రిగడవనూ గడిచిపోయింది. పొద్దు పొడవనూ పొడిచింది**

తప్పనిసరై లేచి కూర్చొనికునికి పాట్లు పడుతూ ఇక చెప్పు అంది. సుబ్రహ్మణ్యం ఉత్సాహంగా మొదలెట్టాడు. ఆ..ఊ.. అలాగా ఆహా.. అంటూ కునిపాట్ల మధ్యే సుబ్రహ్మణ్యం చెప్పేదంతా పూర్తయింది. ఆఖర్న ఇంతకీ దీని అర్థమేమిటం టావు. అన్న సుబ్బును జాలిగా ఓ చూపు చూసి నాకూ అర్థం రాలేదు. పొద్దున్నే ఎదురింటి పిన్నగార్నడిగి చెప్తానని గట్టిగా ముసుగుతన్ని పడుకుంది. సుబ్రమణ్యానికి మాత్రం ఆరాత్రికిక నిద్రపట్టలేదు. ఆ కలనే తలచుకుని ఈ రహస్యం ఛేదించే వారెవరనే ఆలోచనలతోనే నడిరఘాము గడిచిపోయింది. కాలం ఎవరికోసమూ ఆగదుకదా రాత్రిగడవనూ గడిచిపోయింది. పొద్దు పొడవనూ పొడిచింది కాని మన సుబ్బులుకే పాపం తెలతెలవారుతుండగా మాగన్నుగా నిద్రపట్టి సూర్యుడు చురుక్కున వాతపెట్టిందాకా కళ్లు తెరపి పడలేదు. అంతే ధన్‌మని మంచం మీద నుంచి దూకిబాత్‌రూంలోకి ఉరుకి ఏకంగా స్నానం కూడా కానిచ్చుకుని బయటపడ్డాడు.

ఎదురింటి పిన్నిగారి దగ్గరికి పద అన్నాడు సునందని. నన్ను నమ్ముకుని నాలుగు ప్రాణులు బతుకుతున్నాయి. పొద్దున్నే నేనెక్కడికి వస్తాను నువ్వే వెళ్లి స్వప్న రహస్యం ఛేదించుకో అంది.

ఎవరికోసమూ ఏ పనీ ఆగుతుందనుకున్నావా, అని ఓ సవాలిసిరి ఎదురింటికి దౌడు తీశాడు సుబ్బులు. వెళ్లె సమయానికి ఇంటిముందు అరుగుమీద మండిగం వేసుకుని పేపర్లో మునిగిపోయి బాబయిగారు, హాల్లో కూరగాయలు పోసుకుని తరుగుతూ పిన్నిగారు కనబడ్డారు. పిన్నిగారే సుబ్బుల్ని గమనించి రావయ్యా సుబ్రమణ్యం.. అని ఆప్యాయంగా పిలిచారు. మంచి శకునం అనుకుని సరాసరి పిన్నిగారి దగ్గరికెళ్లి కూర్చుని పిన్నిగారి చేతిలొంచి గోరుచిక్కుళ్ల బుట్టలాక్కుని వాటి పీచులు తీస్తూ రాత్రి జరిగిందంతా చెప్పుకొచ్చాడు ఆ పాటికి కూరలు తరగడం అయిపోయింది.

అబ్బాయ్ ఈ కథ ఏదో వింతగానే ఉంది కాని నాకిప్పుడు ఆలోచించే తీరిక లేదు. ఆంధ్రావని వేళకల్లా టిఫిన్‌ప్లేటు చేతి కందలేదనుకో అణుబాంబులు లేకుండా భూగోళం బూడదైపోతుంది అంటూ కత్తిపీట తీసుకుని వంటింట్లోకి పోయింది. పాపం సుబ్బుల్ని చూస్తే జాలేసిందేమో? వెనువెంటనే వచ్చి ఓ ధర్మసూక్ష్మం చెప్పారు. ఇదిగో సుబ్రమణ్యం మీ బాబాయిగారికిప్పట్లో పనేం లేదు. నేను టిఫిన్ వండి పిలిచిందాకా అప్పటిదాకా అదిగో అక్కడే కూర్చొని ఆ పేపరు నములుతూ మధ్య మధ్య టీ నంజుతూ ఉంటారు. ఆయన్ను పట్టుకున్నావా..నీ పనైపోతుంది" అని చెప్పి మళ్లీ వంటింట్లోకెళ్లిపోయారు. ఇలా చెప్పటంలో సుబ్బులు మీద జాలే కాదు.. వాళ్లాయన మీద కసి కూడా.. ఎందుకంటే ఇన్నేళ్లుగా చూస్తోంది. రోజూ పొద్దేన్నే పేపరు వాకిట్లో పడ్డం ఆలస్యం.. అందుకుని అలా మండిగ వేసుకుని మొదటి పేజీలో 'ది హిందూ' లోగోదగ్గర్నుంచి ఆఖరి పేజీలో 'ప్రింటెడ్ అండ్ పబ్లిష్డ్ బై' దాకా చదివి తీరాల్సిందే. ఈ దీక్ష పూర్తయ్యేవరకూ సుడిగాలొచ్చినా, భూమి కంపించినా మిన్ను విరిగి మీదపడ్డా కదలరు, ఉలకరు, పలకరు. ఆవిడకు ఆ సమయంలో ముఖ్యమైన విషయాలేవో ఆయనతో చెప్పాలని ప్రయత్నిస్తుంది కానీ అది సాగదు. ఆ తర్వాత పనిలోపడి తెమిలేసరికి ఆయనాఫీసుకు పోతారు. ఆఫీసు తర్వాత రాచకార్యాలన్నీ చక్కబెట్టుకొచ్చేసరికి అర్ధరాత్రి. ఇలా.. చెప్పాలనుకునే విషయాలు చెప్పకుండాంనే నెలలు గడిచిపోతాయి. చివరికి ఆవిడదే తప్పన్నట్టు వ్యంగ్యాస్త్రాలు.. ఏతావాతా పొద్దున్నే ఈ పేపరు చదివే కార్యక్రమం మానిపించాలని లక్షన్నొక్క ప్రయత్నాలు చేసి. అన్నీ వికటించి ఊరుకుంది.

ఖర్మగాలి ఎప్పుడన్నా పేపరు రాకపోతే వాకిట్లోకీ, ఇంట్లోకీ కాళ్ళరిగేలా తిరుగుతూ.. అక్కడికి ఆవిడే పేపరు రాకుండా ఆపినట్టు నోరరిగేలా గొణుగుతూ ఉంటారు. "ఆ పేపరేదో చదువుతూ కూర్చుంటే ఈ గోల్లేకుండా తనన్నా ప్రశాంతంగా ఉండొచ్చు" అనుకునేది.

పొద్దున్నే కళ్లు తెరవకుండానే దేవుణ్ణి వరాలు కోరితే అవి తీరతాయని చిన్నప్పుడెప్పుడో బామ్మ చెప్పిన మాట గుర్తుపెట్టుకుని రోజూ పాటిస్తుందా విడ. కాని దేవుడిక్కూడా సిన్సియారిటీ లేనట్టుంది. ఆవిడ కోరే ముచ్చటైన మూడు వరాలు కొన్నిసార్లు తీరవు.

ఇంతకీ అవేమిటంటే..! పేపరువాడు పేపరు వెయ్యాలి. 2. పాలవాడు పాలు తేవాలి. 3. పనవాడు పనికి రావాలి.

ఈయన్ను కట్టుకున్న నాటినుంచి ఈ మూడు కోరకుండా కన్ను తెరచిన పాపాన పోలేదు. ఇదిగో ఇన్నాళ్ళకు ఆయనమీద కసిదీర్చుకోవటానికి సుబ్బులు సాధనమయ్యాడు. సంతోషం ఓ వక్క.. ఉత్కంఠ.. మరో పక్క. మనిషి వంటింట్లో ఉన్నా చెవులు వీధి అరుగు మీదే ఉన్నాయి.

సుబ్బులు మెల్లగా బాబాయి పక్కన చేరాడు. సకిలించాడు.. ఇకిలించాడు.. కాని లాభం లేదని తను కూడా ఆయన తల రాసుకుంటూ పేపర్లో తల దూర్చాడు. హెడ్‌లైన్స్‌ను పెద్దగా చదవటం మొదలు పెట్టాడు. అయినా ఫలితం లేకపోయింది. ఇలా అనేక విన్యాసాలు చేశాక.. ఎట్టకేలకు ఆయనకూ పేపరు ముగించక తప్పలేదు. సుబ్బులు బాధపడలేక 'నీ భక్తికి మెచ్చితి.. ఏమి నీ కోరిక?" లెవెల్లో లుక్కిచ్చారు. తపము ఫలించిన శుభవేళ.. అనుకుంటూ తల కలనంతా ఏకబిగిని చెప్పాడు.

ఆయన అలాగే కూర్చొని పేపరు మడిచి ఎడంచేత పట్టుకుని కుడిచేత్తో టీవీలాస్తూ అలవోకగా ఓ అరనవ్వు నవ్వి "మళ్ళీ చెప్పవోయ్" అన్నాడు.

మనవాడు బుర్రగోక్కుంటూ మళ్లీ మొదలు పెట్టాడు. మనిషి తల, ఒంటెమెడ, మూపురం, రెండుకాళ్లు.. ముందుకు, పొడుచుకొచ్చిన కాళు.. ముఖం నుంచి చెమటకు బదులు రక్తం చుక్కలు చుక్కలుగా పడుతోంది. చెవులు చిల్లులుపడి జల్లెడగా ఉన్నాయి. వీపుకీ, పొట్టకీ తేడాలేదు. మూపురం మీద మూటలు చిన్నవి.. పెద్దవి.. రంగులవి.. రకరకాలు, వాటిమీద ఏదో రాసుంది. అక్షరాలు కొన్ని కనపడుతున్నాయి. కొన్ని కనపడటం లేదు. అడుగు కదపలేక పోతున్నాయి. మందలు మందలుగా ఉన్నాయి. ఎవరో పొడుస్తుంటే భారంగా కదలుతున్నాయి. ఇంతలో మళ్లీ కొత్తమూటాలు మూపురం మీద పడ్డాయి.. అవి చతికిల పడిపోయాయి. ఎవరో గాల్లో తేలుతూ వచ్చి చిన్న వస్తువు వాటి మూపురం నుంచి తీస్తారు. వెంటనే అవిలేచి పరిగెడతాయి. మళ్లీ కొత్త మూటలు.. చతికిలవడటం..మళ్లీ అతిచిన్న వస్తువు తీయడం..ఉరకడం ఇలాగే మళ్లీ మళ్లీ.. పోగాపోగా.. ఒంటె లాంటి మనిషి బదులు మెత్తం మూటలే కనపడ తాయి.." బాబాయిగారు పకపకా నవ్వారు. కడుపారా నవ్వారు.

నవ్వుతూనే "ముందు మీ పిన్నిని పిలు" అన్నారు. ఆవిడ చెవులెలాగూ ఇక్కడే ఉన్నాయి కాబట్టి రానే వచ్చింది. ఏమోయ్.. పేపరు చదువకుండానే లోకజ్ఞానం బోలెడు తెలుసంటావు కదా మన సుబ్బులు కల విప్పలేకపోయావూ..? అంటూ

**పొద్దున్నే కళ్లు తెరవకుండానే దేవుణ్ణి వరాలు కోరితే అవి తీరతాయని చిన్నప్పుడెప్పుడో బామ్మ చెప్పిన మాట గుర్తుపెట్టుకుని రోజూ పాటిస్తుందా విడ.**

సవాల్ విసిరారు.

"నాకంత తెలివెక్కడేడిసింది. మీరంటే రోజూ పేపరు నమిలి మింగుతారుగా చెప్పరాదూ?" బదులు సవాలు విసిరింది.

ఇదెక్కడిగోలరా బాబూ.. పొద్దున్నే వీళ్ళిద్దరి మధ్యా గొడవ పెట్టాను. వెధవ కల వెధవ కలని.." తనని తానే తిట్టేసుకుంటూ ఇద్దరి ముఖాలూ మార్చి చూస్తున్నాడు. సుబ్బులు.

తపస్సుకు కనికరించి వరమిచ్చే ఫోజుతో "సుబ్బులూ, నీ కల చాలా గొప్పదోయ్.. వాస్తవాలకు అద్దంపట్టేట్టుంది..' అన్నారు పిన్నిగారు. అబ్బో పరవాలేదు. మన కల మరీ నాసిరకం కాదన్న మాట.. అని మనసులో తెగసంబరపడిపోయాడు.

"మూపూరం మీది మూటలంటే అప్పులు.. వడ్డీలు.. ధరలు.. పన్నులు.. గాలిలో ఎగిరేవాళ్లకు. రాజకీయనాయకులకు పోలికలున్నాయా..?" "ఆ..ఆ.. ఔను..। అంటూ బదులిచ్చాడు సుబ్రమణ్యం.

"అంటే నీకు ముందే ఆ కల అర్థం అయ్యిందా" అనడిగారు బాబాయ్‌గారు.

కాకపోవడమేంటి.. సుబ్బులు చెప్పినప్పుడే అర్థమైంది. మీ పేపరు తపస్సును ఒక్కరోజైనా భంగపరచాలని సుబ్బుల్ని ప్రయోగించా.." అన్నారావిడ గర్వంగా..

"అయితే వివరం చెప్పు చూద్దాం" "చూసేదేమిటి? ఓ పక్క అనుభవిస్తుంటే.. ఆ ఒంటెలాంటి మనుషులం మనంకాదూ..! ఎప్పటికప్పుడు ధరలు పెంచుతూ.. పన్నులు పెంచుతూండటమే కొత్తగా చేరే మూటలు.."

"పెంచాలనుకునేదాని కంటే కాస్త ఎక్కువే పెంచటం. జనంకోపంకొద్దీ బస్సులూ గ్రూ తగలేయటం.. రైళ్లు రోకించడం.. గొంతులు చించుకోవడం.. దిష్టిబొమ్మలు తగలేయటం.. పోలీసుల లాఠీలు విరగటం..జనం తలలు పగలటం సందట్లో సడేమియాగా.. దోపిడీలు.. దొమ్మీలు.. నాలుగు రోజులయ్యాక ప్రభుత్వం దొగొచ్చి పావలో..పరకో.. (తను అనుకున్నదాని కంటే తగ్గకుండా) పెంచిన ధరలు తగ్గించటం.. ఇదంతా మన ప్రజ్ఞే అనుకుని మనం మళ్లీ చల్లబడిపోతాం.. అంతేగా"

"మరి మన మూపులమీంచి మూటలు దిగి మనం మనుషులం ఎప్పుడవుతాం? మనసులో అనుకున్నాననుకుని పైకే అన్నాడు సుబ్బులు.

"పావురాల్లా అందరం కలిసి ఒక్క పెట్టున ఒళ్లు విదిలిస్తే మూటలన్నీ అవే పడిపోతాయ్" అని, ఆగకుండా అరుస్తున్న కుక్కరు నోరు నొక్కడానికి వంటింట్లో కెళ్లారు పిన్నిగారు. ఈసారి అవాక్కవడం బాబాయిగారి వంతయింది.

*(జ్వలిత సంపాదకత్వంలో వెలువడిన "ఖమ్మం కథలు" నుండి...)*

---

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా **1475**వ రోజు 'సరస్వతీనది పుష్కరాలు' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'సరస్వతీనది పుష్కరాలు' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు, 9441046839

### పోదాం పోదాం అందరం

రావే రావే అక్కా!
పోదాం పావే అక్కా!
త్రివేణి సంగమ పుణ్యక్షేత్రం
చూసొద్దాం మనం అక్కా!.
త్రివేణి సంగమమేందీ
యాడ ఉన్నదో మరి
ఏమీ తెల్వకుండ మనము
ఎట్ల పోదామె చెల్లే?.
కాళేశ్వరంల అక్కా
సరస్వతీ పుష్కరమక్కా
పన్నెండేళ్ళకొక్కసారే
వస్తది పుష్కరమక్కా.
అట్లనా చెల్లె.. అవునా?
మంచిగనే ఉన్నది గానీ
ఏమీ తెల్వదు మనకు
ఎట్ల పోదామె చెల్లే?.
భూపాలపల్లి జిల్లా అక్కా
మహాదేవ్ పూర్
మండలమక్కా
పోతుంటే అదే తెలుస్తది
పోదాం పావే అక్కా!.
అంతే తెలుస్తె చాలా
ఎట్ల పోవాల్నో ఏమో
ఏమీ తెల్వకుండ మనము
ఎట్ల పోదామె చెల్లే?.
రైలో బస్సో ఏదో ఒకటి
ఎక్కి కూసుంటె చాలే
నేనే ఉన్నాంక సోపతి
నీకెందుకక్కా ఫికరు?!.
యాడ ఎక్కాలె చెల్లే?
యాడ దిగాలె చెల్లే?
ఏమీ తెల్వకుండ మనము
ఎట్ల పోదామె చెల్లే?.
భూపాలపల్లి నుండి అక్కా
మస్తు బస్సులు అక్కా
రైల్లో పోతే అక్కా
కాజీపేట దిగాలె అక్కా
అక్కడి నుండి
హన్మకొండ చేరితే
బస్సులుంటయి అక్కా
అట్లనా చెల్లే.. అవునా?
మంచిగనే ఉన్నది గానీ
చేతిలా కొత్తలు లేకపాయె
ఎట్ల పోవుదే చెల్లే?.
దానికి కూడా అక్కా
ఫికరే లేదు అక్కా
ఒక్క కొత్త లేకున్న గానీ
పుష్కరం పోవచ్చు అక్కా.
పాగల్ మాటలు వద్దు
చేతిల బరువుంటేనే
అడుగు ముందుకు
పడ్తది గదనే చెల్లే!
కొత్తల్లేకుండ కొత్త జాగకు
ఎట్ల పోవుదే చెల్లే?
మన కోసమే అక్కా
మహాలక్ష్మి వచ్చింది అక్కా
ఆధారు కారటు ఉంటే చాలు
ఏడికైనా పోవచ్చు
ఏదైనా చూడొచ్చు
అవునా చెల్లే
అవునా?
ఆధారు కారటు ఉంటే చాలా
పుష్కరానికీ పోవచ్చా?
అవునే అక్కా.. అవునే.
ఆధారు కారటు చూపిస్తె చాలు
పుష్కరానికి పోవచ్చు
పుష్కర స్నానం చేయొచ్చు
మస్తుగుంది చెల్లే
మస్తుగుంది..
ఆధారు కారటు
పట్కొని వస్తా
పోదాం పావే చెల్లే!.
మహాలక్ష్మిని ఉపయోగించి
సరస్వతిని చూడొచ్చు
పుష్కర స్నానం చేయొచ్చు
పుణ్యం మూట కట్టొచ్చు
ముక్తీశ్వర స్వామిని దర్శించవచ్చు
ముక్తిని మనము పొందొచ్చు.
పోదాం పావే అక్కా
పోదాం పావే చెల్లే
సరస్వతీ పుష్కరాలకు
పోదాం పోదాం అందరం
పోదాం పోదాం అందరం.

-డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు

### అంతర్వాహిని

సరస్వతి నదికి
జరిగే పండగ
పన్నెండేళ్లకోసారి
బృహస్పతి మిథున రాశి ప్రవేశం
త్రివేణి సంగమం వద్ద
సరస్వతి నది సంబరాలు
సరస్వతి అంతర్వాహిని
నదీ స్నానాలు ముఖ్యం
పాప ప్రక్షాళనకు
పుష్కర సమయంలో
నదీ స్నానం
దాన ధర్మాలు ముఖ్యం
పుష్కర స్నానం
అశ్వమేధ ఫలం
నర్మదా నదిలో తపస్సు
కురుక్షేత్రంలో దానం
కాశీ మరణం
మోక్ష ప్రదం
తత్సమాన ఫలం
ఇచ్చే పుష్కర స్నానం
త్రిలింగ దేశం
త్రివేణీ సంగమం
కాళేశ్వరం ముక్తేశ్వరం
పుష్కర స్నానం.

-మోటూరి శాంతకుమారి

### పాపాలకు పరిష్కారం

పవిత్ర నదీస్నానాలు
పాపాలు కడిగే నదీమ తల్లుల
పవిత్రతని పొందుపరిచేందుకు
పుష్కరుడనే బ్రాహ్మణుని
తపః ఫలితం
ఈశ్వరుని వరమే పుష్కరం.

### సరస్వతీ పుష్కర వైభవము

1. ఉ. పుష్కర వైభవమ్ములను పొందుగ దీర్ఘగ యామ్యకాశి నా
విష్కరణమ్ము సంభ్రమము వీధుల నిండెను శారదా స్తుతుల్
పుష్కర మున్ బృహస్పతియె భోగము నీయగ పుణ్యతీర్థమై
నిష్కృతిలేని పీడలను నెమ్మది జేయును స్నామాడగన్!
2. ఉ. శోభలుశారదాజనని చూడగకన్నులుచాలకున్నవే
ప్రాభవమొందెధామమునపారముభారతిజ్ఞానభిక్షతో
శ్రీభువనేశిభాసురముచిన్మయ శక్తిగ ముక్తినాథుతో
మా భవితన్ వివేకముగ మల్చెడి మాతలు కొల్వు దీరగన్!
3. ఉ. శ్రీరమణీ! విరించి సతి! చిన్మయ! వాక్సుధ జల్లులందు వి
స్ఫారిత దివ్యనేత్ర! మనసా! వచసా! నిను గొల్తునే సదా
నీరజ శోభతో వెలుగు నిత్య సుపూజిత జ్ఞానదాయినీ
ప్రేరిత కావ్య సంపదలు పెక్కుగ గూర్చుము రత్నహారముల్!
4. ఉ. గౌతమి తీరమందు నదిగా జన వందిత గుప్త వాహినీ !
భాతిని పెంచుచున్ కలిసె ప్రాణహిత ఝరి సుస్వరాలతో
శీతల పానియంబులను చిత్కళ దాతగ యామ్యకాశిలో
శ్వేతపు చేలమున్ దనరె శ్రీకృతి చెన్నుగ సింహ వాహినీ !!
5. ఉ. శ్రీకరి రూపముం దలచ చేతన మొందగ శాస్త్ర రంగముల్
ధీ కరుణా కటాక్షములు ధీదితి యుండునొ చెప్పజాలమే
చీకటి దూరమున్ తరిమి శ్రీకళ నింపును జ్ఞాన దీప్తులన్
వేకువ రమ్యమౌ ప్రణవ వీణల పాణికి నక్షత్రాంజులుల్!.

-దేవరాజు రేవతి

### పుణ్యస్నానాలు

సరస్వతీ పుష్కరాలలో
పుణ్యస్నానాలు
దైవభక్తి ఆరాధన
పుణ్య నదీమతల్లులు
మనజీవనాధారాలు
సంస్కృతికి నిలయాలు
దైవ స్వరూపాలు
వాగ్దేవి
దివ్యశక్తి స్వరూపి ణి
వీణా పాణి
చైతన్య రూపిణి
పుష్కరాలు పన్నెండేళ్ల కొకసారి వచ్చు
భక్తుల మది పులకించు
అంతర్వాహినిగా కాళేశ్వరం లో
కాశీ పండితుల వేద ఘోష
హోమాలతో పునీతం
పుష్కరాల సమయం
ఆధ్యాత్మిక భావనా
పరంపరలవెలుగు
సరస్వతీ నదికి
మనా ఆరంభ స్థానం
మనదేశానికి తొలి గ్రామం
పాండవుల
స్వర్గారోహణ పర్వానికి
ప్రథమ సోపానమీ ఊరు.
సరస్వతీ పుష్కరాలలో
బృహస్పతి మిథునరాశిలో ప్రవేశం
పుష్కర స్నాన ఫలితం
ఆచరించేవారికి కలిగే భాగ్యం.

-ఆర్. రమాదేవి

బృహస్పతి మిథునరాశి ప్రవేశం
సరస్వతీనదిలో పుష్కరుడు
నదుల పవిత్రతను పొందుపరిచి
భక్తులను పాపముక్తులను చేసే
ద్వాదశ దివస ఉత్సవమే
పన్నెండు వర్షాలకోసారి
సంభవించే పుష్కరం
సరస్వతీ నది అంతర్వాహినియై
గుప్త ప్రవాహాలతో తరింపచేసే
శుద్ధ జలాల వరప్రదాయిని.

-రాజప్ప

### పుష్కర పుణ్య స్నానాలు

ప్రతి పుణ్య నదికొస్తాయి పుష్కరాలు
పన్నెండు సంవత్సరాలకో మారు
పుష్కరుని సరస్వతి నదీ ప్రవేశం
చేసింది సరస్వతి నదిని పుణ్యతీర్థం
పుష్కర సమయ పుణ్య నదీ స్నానం
కలిగిస్తుంది సకల పాప సంహారం.
మిథున రాశిలో బృహస్పతి ప్రవేశం
సరస్వతి నదీ పుష్కరాలకు శ్రీకారం
జలాన్ని దేవతగా ఆరాధించడం
అనాదిగా హిందూ సంప్రదాయం
కోనేటి స్నానం-నదీ, సముద్ర స్నానం
సంప్రదాయంలో భాగం.
పుష్కర నదీ స్నానం
పుణ్య ఫల ప్రాప్తం
శ్రేయోదాయకం
పవిత్ర పుష్కర సమయంలో
పితృ దేవతలకు
చేసే పిండ ప్రదానం
వంశాభివృద్ధికెంతో శుభప్రదం.
సరస్వతి నదీ ప్రవహించే
ప్రతి ప్రాంతం
పుష్కార స్నానానికి ఉపయుక్తం
పన్నెడు రోజుల పాటు జరిగే
సరస్వతి నదీ పుష్కరాలు
అశేష భక్త కోటికి వరదాయకాలు
చేసుకొని పుష్కర పుణ్య స్నానం
తరించడమే మన భాగ్యం.

-జె.వి.కుమార్ చేపూరి

### సర్వేశ్వరం

కాళేశ్వరం ఈశ్వరం
సరస్వతీ పుష్కరాల్లో
పుణ్య స్నానాలు
దేశ దైవభక్తితో
సర్వేశ్వరం సదాశివం.
జలప్రవాహాలు
జీవాధారాలు
సంస్కృతీ నిలయాలు
ఆధ్యాత్మిక
దైవ స్వరూపాలు.
సరస్వతి దివ్యశక్తి
వాగ్దేవి వాణిగా
వీణాపాణిగా
చైతన్య స్వరూపిణి
వేదాల్లో క్షీరవాహిని
"మనా" లో ఆరంభం
ఆమె యాత్ర
జల రూపిణిగా
జలతరంగిణి
ఆమె వీణా నిక్వాణం
జపతపాలకు ఆలవాలం.
వ్యాసుని చింతదీర్చె
సరస్వతీ నదిలో
స్నానమాచరించి
భాగవతరచనకుపక్రమించె.
హరప్పా నాగరికత విలసిల్లె
గంగ కన్నా మిన్నగా మన్ననలందె
బలరాముని చూసి ఉప్పొంగె.
బదరీ ప్రయాగ,
తెలంగాణ కాళేశ్వరంలో
పుష్కరాలు
పన్నెండేళ్లకోసారి పలకరించు
జనుల మతి మది పులకరించు.
అంతర్వాహినిగా కాళేశ్వరంలో
పదిహేడు అడుగుల
ఏకశిలావిగ్రహంగా కన్పించు
కాశీవేదపండితుల హోమాలతో
పునీతం కాళేశ్వరం.
నదులే జీవానికి
సకలప్రాణకోటికాధారం
కలుషితం కాకుండా కాపాడాలి
జప హోమాలతో
జలం వాతావరణ శుద్ధితో
భక్తితత్పరతో
వాగ్దేవిని కొలవాలి.

-ఎ.రాజ్యశ్రీ

### పుణ్యమైన పుష్కరాలు

పుణ్యమైన పుష్కరాలు
పవిత్రమే భారతాన
ద్వాదశ దినాల్లో
పునీతమే ప్రజలంతా.
జీవకోటి సమస్తం
జలరాశుల పుణ్యమని
ప్రాధాన్యత సంతరించి
పదిలపరిచే మహా ఋషులు
అనాదిగా జీవనదులు
దేవతలుగా పూజలు
ప్రాణాలను నిలిపే
పంచభూత జలాలే.
ప్రాణవాయువుల తదుపరి
ప్రముఖమే సలిలములు
పట్టినను ముట్టినను
పబ్బతులే.
నదీమతల్లుల నడకలన్నీ
మానవాళికి దీవెనలు
ప్రాముఖ్యత తెలుసుకుని
మసులుకునుటే సంస్కృతి.
పూజించుటే పరిపాటి
సంప్రదాయం పరివ్యాప్తి
మనసారా మొక్కుతూ
నమ్మి కొలిచి పూజలు.
ఆసేతు హిమాచలం
ప్రవహించే నదులన్నింటిని
శుభాలతో ఆశీర్వదించమని
ఆడపడుచు వాయనాలు.
పేరొందిన పెద్ద నదులు
గంగ యమునా
సరస్వతీ నదులు
పండగలా జరుపుకొనే
ద్వాదశ దిన పుష్కరోత్సవం.
రాశులలో బృహస్పతి
రమ్యమైన ప్రవేశం
పుష్కరాల మహోత్సవం
వత్సరానికొకటి చొప్పున.
ఆతర్వాహినిగా ప్రసిద్ధి
సరస్వతి నది
అందిపుచ్చుకోండిక
పుష్కర మహిమలు.

- నగునూరి రాజన్న

### మహిమాన్వితం

పుష్కరుడి తపస్సును
మెచ్చి
శివుడు ఇచ్చిన వరమే
ఈ సరస్వతీ పుష్కరం
ప్రాణహిత, గోదావరి
నదుల సంగమం
సరస్వతీ నది అంతర్వహిని
దివ్యక్షేత్రం అయిన
ముక్కోటి శివుడి
మహిమల దివ్య క్షేత్రం
నదిలో స్నానం ఆచరిస్తే
అశ్వమేధ యాగం కన్నా
ఎక్కువ పుణ్యఫలం
మరో పన్నెండేళ్ల వరకు
ఆగవలసిందే
తెలంగాణ లో ఉండడం
మన అదృష్టం.

-ఉమాశేషారావు

## ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం - బండి సంజయ్

**-పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు**
**-ఉగ్రవాద నిర్మూలనకు యుద్ధంలో పాల్గొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు**
**-ఉగ్రవాద శిబిరాల ధ్వంసంతో వెలుగు చూసిన దేశ సైనిక సత్తా**

కరీంనగర్, మే 21:ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధమయ్యారన్నారు.పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు.ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందన్నారు. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశామన్నారు.

పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారిందని టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోందన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగిందని పేర్కొన్నారు బండి సంజయ్. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయన్నారు. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉండటం సంతోషకరమన్నారు.

పాకిస్తాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో సామాన్య ప్రజలను, వారి ఆవాసాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయాలనుకుందని, టెక్నాలజీని ఉపయోగించుకుని వాటిని తిప్పికొట్టిన ఘనత మన సైన్యానిదేనని ప్రశంసించారు. మోదీ నాయకత్వంలో అమిత్ షా సారధ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనమని అన్నారు. చిన్నా పెద్దా ముసలి ముతక తేడా లేకుండా టెర్రరిజం అంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మట్టుపెట్టాల్సిందే. ఇందులో మరో ఆలోచనే లేదని యాంటీ టెర్రరిజం డే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

# స్త్రీ స్వేచ్ఛకూ ప్రేమకు మార్గదర్శి చలం





సభలో ప్రసంగిస్తున్న డా॥ మామిడి హరికృష్ణ, డా॥నాళేశ్వరం శంకరం ●చలం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డా॥ లక్ష్మీ అసిరెడ్డి, శీలా పల్లవి, దాసోజు పద్మావతి, నస్రీన్ ఖాన్, కె. ఎన్. మల్లీశ్వరి, నెల్లుట్ల రమాదేవి, డా॥ సలీమా, డా॥ శ్రీభాష్యం అనురాధ, డా॥ నందిని సిధారెడ్డి, డా॥ నాళేశ్వరం శంకరం

స్త్రీ స్వేచ్ఛకూ ప్రేమకు తన రచనల ద్వారా మార్గం చూపిన వారు గుడిపాటి వెంకటచలం. చలం ప్రధానంగా స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లభించినప్పుడే తగిన విద్య అభ్యసించినప్పుడే కొంతలో కొంతైనా స్త్రీ తన అస్తిత్వాన్ని కాపాడుకోగలదని పలువురు వక్తలు చలం భావన సభలో వ్యక్తపరిచారు. ప్రతి యేట నిర్వహించే జీవజలం చలం సభ రవీంద్ర భారతిలో జరిగింది. సామాజిక ఆధిపత్యం, పురుషాధిత్యం వల్ల స్త్రీని పీడిస్తున్న సంఘ భయాలను, సాంప్రదాయ భయాలను విద్య ద్వారానే తొలగించుకోగలరని అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ స్మారకోపన్యాస సభను తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డా॥ నందిని సిధారెడ్డి చలం ఛాయాచిత్ర పటానికి పూలమాలవేసి సభను ప్రారంభించారు.

సభకు డా॥ నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. చలం 'స్త్రీ' గ్రంథంపై కె.ఎన్. మల్లీశ్వరి, చలం ప్రేమ లేఖలపై నెల్లుట్ల రమా దేవి ప్రసంగించారు. ఈ రెండు గ్రంధాల లోని ముఖ్య భాగాలను డా॥ సలీమా డా॥ లక్ష్మీ అసిరెడ్డి, డా॥ దాసోజు పద్మావతి, డా॥ శ్రీ భాష్యం అనురాధ, నస్రీన్ ఖాన్‌లు సభాముఖంగా వినిపించారు. శీలా వీర్రాజు అక్షరాలతో కర పత్రం తయారు చేసిన శీలా పల్లవి కూడా పాల్గొన్నారు.

సభాధ్యక్షుడు డా॥ నాళేశ్వరం శంకరంగారు ప్రసంగిస్తు తెలుగు అక్షరం మీద అచంచల ప్రభావం వేసిన వారు చలం. 1981లో నార్లగారితో నారాయణరెడ్డి చేసిన ఒక ఇంటర్వ్యూలో నార్లగారు బ్రెటెండ్ రస్సెల్ ప్రభావం చలంపై మక్కికి మక్కి ఉందంటే రచయిత్రి రంగనాయకమ్మ సహేతుకమైన ఆధారాలతో చలం మాన్ అండ్ వుమన్ 1925లో రాసాడనీ ఆ తరువాతి సంవత్సరమే చలం స్త్రీ గ్రంథం రాసాడని రస్సెల్ మేరేజ్ అండ్ మోరల్స్ పుస్తకం 1929లో తొలిసారి అచ్చయిందని స్వయంగా రస్సెల్ తన ఆత్మకథలో రాసాడన్న విషయాన్ని రంగనాయకమ్మ వ్రాసిందని అన్నారు. చలం 'స్త్రీ' గ్రంథం లాంటిది భారతీయ సాహిత్యంలో ఒక అరుదైన అపురూప గ్రంథ మన్నారు. స్త్రీకి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం రావాలంటే ముందుగా ఆర్థిక స్వాతంత్ర్యం రావాలన్నారు.

కె.ఎన్. మల్లీశ్వరి చలం 'స్త్రీ' వ్యాస గ్రంథంపై ప్రధాన ప్రసంగం చేస్తూ కుక్కకి యజమానిలాగా స్త్రీకి పురుషుడు అన్న సంబంధాలను చలం ఎత్తి చూపారనీ భర్త వొద్దని ఏడుస్తున్న ఆడపిల్లలకు మొగ్గున్నిచ్చే సమాజం, భర్త కావాలని గోలపెడుతున్న వితంతువుకు మొగున్ని ఇవ్వని సమాజంలో చలం ఈ స్త్రీ గ్రంథం రాశాడన్నారు. స్త్రీ బలమంతా భర్తకు సేవలు చేయడానికే, పద్దులు రాయడానికే, కుమారీ శతకం చదవడానికేనా? ఆమెకంటు అస్తిత్వం లేదా? అన్న ప్రశ్నలకు జవాబుగా 'స్త్రీ' గ్రంథం నిలుస్తుం దన్నారు. అలాగే మరో ప్రధాన ప్రసంగం నెల్లుట్ల రమాదేవి చలం ప్రేమ లేఖలపై ప్రసంగిస్తు ఉన్నతమైన, స్వచ్ఛమైన, షరతుల్లేని ప్రేమను చలం రెండు భాగాలలో వ్యక్త పరిచారని అన్నారు. ప్రేమలేఖలు మొదటిభాగం 1922 లోను, రెండవ భాగం 1941లోను రాశారు. ఏ విధమైన పాఠకుడైనా చలం ప్రేమ లేఖలు చదివి ఒక అద్భుతమైన అనుభూతి పొందుతారన్నారు. చలం ఈ ప్రేమ లేఖలను కొందరు వ్యక్తుల కు రాసారనీ మరి కొన్ని ఊహామూర్తులకు రాసారాన్నారు.

జీవజలం చలం సభకు కవులు, కథకులు, విమర్శకులు, జర్నలిస్టులు, చలం అభిమానులతో సభ ఆసాంతం విజయవంతమైంది. ఈ సభ ఒక మధుర జ్ఞాపకం కూడ.



## కవితార్చన



అడ్మిన్: డా॥రాధాకుసుమ
సెల్:99892 41319

"కుసుమ ధర్మన్న కళా పీఠం" సంస్థ ప్రతిరోజు కవిత్వ రచన చేయిస్తుంది. అందులో ముఖ్యమైన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం..
-సంపాదకులు

### మాటే మంత్రం

వాక్ భూషణం భూషణం
అంటూ మనుషులకు
మాటలే అలంకారమని
ఏనాడో తెలిపారు పెద్దలు.
మంచి మాటలే మనిషిని
ఉన్నత స్థానంలో నిలబెడతాయి
మాటకున్న విలువ దేనికీ లేదు
ఒక మాటతో మంచిని పెంచవచ్చు
ఒకమాటతో చెడును సృష్టించవచ్చు.
మాటలే అలంకారాలై
అలరారుతాయి అందరి హృదయాలలో
మాటలే తూటాలై
పేలతాయి మాటల యుద్ధాలై.
అందుకే
మాట పొదుపుగా ఉండాలి
మనిషి అదుపులో ఉండాలి
మాటే మంత్రంలా...
మాటల్లోమర్మం తెల్సుకొని
మాటలే తీయని తేటలై
మసలుకోవాలి మనిషి
మాటలే మాణిక్యాల మూటలై...
**-ఝాన్సీ ముదుంబై**
+91 93988 27695

### మాటే భూషణం

మానవ మనుగడ కు మాటే పునాది
మనిషి ని మనీషిగ నిలబెట్టేది మాటే
సంస్కార సాంగత్యానికి సహకరించేది మాటే
చిరు నవ్వుతో పలకరించే మాట
చిరకాల బంధాలకు చిరు దీపం.లాంటిది.
మాటే మనిషిలోని దైవత్వాన్ని మేల్కొల్పుతుంది.
మాటే మమతల మాధుర్యాన్ని నింపుతుంది.
మనిషిని బ్రతికించేది మాట
మాటే సఖ్యత, సమైక్య తకు సహకార భావనకు నాంది
మాటే సిరి వెలుగులు విరజిమ్మే
సూర్య బింబం లనీ జీవితంలో వెలుగు ను నింపును
మాటే మనిషి కున్న అసలైన భూషణం.
**-హైమవతి**, 9705994830

### మౌనమే

అందరిలోనూ దాగుండే తియ్యదనమది
అలవోకగా మధురభావాలు పలికించేది
కనులతోను తెలిపే ..మనిషికి మాటే అలంకారం..
అనునిత్యం మనసుని స్పృశించేది ....
అసత్యాన్ని పలికిన ఉపేక్షించనిది
అక్రమాలని ఎండగట్టే దివ్యాస్త్రమది
అడ్డుగోడలని ఛేదించే సూచికది
అహంకారాన్ని చూపిన ఒంటరిని చేసేది...
వినయంతో కూడిన ఆభరణమది
విలువలు తెలిపే ఆయుధమది
విఘాతాన్ని కలిగించిన
ఆచి తూచి వాక్కు రానిచో
సమాజంలో ఉనికి కోల్పోయి
'మౌనమే' అయ్యే సమాధానం.
**-యామిని కోళ్ళూరు** +971 56 690 1491

### అక్షర సత్యం

సకల జీవ కోటిలో
మన మానవ జన్మ
ఎంతో ఉన్నతం
విచక్షణ, అవగాహన
మనకు అత్యవసరం
అనేది అక్షర సత్యం
అందులో సరియైన
భావ వ్యక్తీకరణకు
భాషయే మూల సాధనం
మన జీవన మనుగడకు
ఊపిరి ఎంత ముఖ్యమో,
భాషకు సంస్కారం
అంతే ముఖ్యం
మాట్లాడే ప్రతి మాట
సంస్కార యుక్తమైతే
ఆ భాష పునీతం
ఆ పలుకులు రసమయ సంభరితం
ఆహ్లాదం, ఆనందం
మన మనసులు
పరవశ మయం
ఆ భాష హుందాతనానికి
చక్కని కొలమానం
వియ్యానికైనా, కయ్యానికైనా
మన భాషయే మూలం
ఏ వివాదాలు రానీయని సమైక్య
జీవనానికి మేటి ప్రమాణం
అందుకే ఎంతటి వ్యక్తికైనా భాషయే
చక్కని అలంకారం
సహృదయ భావనకు
ప్రబల సాక్ష్యం
**-గాదేపల్లి మల్లికార్జునుడు**
+91 90007 49651

### ఆ అలంకారం లోపం వికారమే

మంచిమాట తీరు తేనెల మూటలా
జీవితం నల్లేరుపై నడకలా అనిపిస్తూ,
వీనుల విందులకు మంచి మాటలే
అలంకారంగా ఉచితంగా
మధురంగా వినిపిస్తున్నట్లుగా,
రుచులను పంచుకునే నాలుక అభిరుచులనూ
పంచుకుంటూ తియ్యని మాటలతో అనిపిస్తూ,
వదిలిన బాణం వాడిన మాట వెనక్కు రావన్నది
తెలిసినదైనా కొందరి మాటే
వాగ్భూషణగా బాధిస్తూ
మాటే మంత్రంలా
శత్రువుల్ని మిత్రుల్నీ పంచేస్తున్నట్లుగా,
కీర్తినో అపకీర్తినో బాధనో సంతోషానో
మాట వల్లనే దక్కుతున్నటుగా,
భూషణములను మించినది వాగ్భూషణమే
నిజమైన అలంకారంగా శోభిస్తూ,
వాగ్బాణాలు అనుబంధాలను తెంచేస్తూ
ఆనక పశ్చాత్తాపం ఉపయోగముందునా,
వెలివేతకైనా పెనవేతకైనా
మాటలు మాయలు మాములువికావే,
కానివారిని అయినవారిగా
ఐనవారిని కానివారిగా చేసేది
మాటల తూటాలే మరి,
మాటలచే విరిగిన
మనసును అతుకుట విరిగిన
పాలను అతుకుట సాధ్యమౌనా,
ధనహీనమైనా అవయవ లోపమైనా
మంచిమాటలు అలంకారమైన వారికి
సర్వత్రా గౌరవమే,
మనసును చంపే మాటలకన్నా
పెద్ద మనసున్న మాటలు
మిన్నగా అనిపిస్తూ.
**-పర్వతనేని శ్రీలక్ష్మి**
+91 79818 62053

### మైత్రి భావాన్ని పెంచు

మనిషి మనసుకు ప్రతిబింబం మాటే
నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది
మాట తీరును బట్టి మనిషి వ్యక్తిత్వాన్ని అంచనా వేయగలం
మనిషిలోని సభ్యత సంస్కారాలకి
అద్దం పట్టేది అతని మాట తీరు.
మాటలోని సున్నితత్వం కలుపుగోలుతనం ఆత్మీయులని పెంచు
మాటలోని మాధుర్యం ప్రేమతత్వం మైత్రి భావాన్ని పెంచు
మాటే మనిషికి సర్వాలంకార భూషితం
మనిషి మాటే బంధాలని అనుబంధాలని
కలకాలం నిలిపే వారధి.
మాటలోని కరుకుదనం నోటి దురుసు
అహంకారం వినాశానికి హేతువు
మాటతీరు మనిషిలోని వ్యక్తిత్వాన్ని ద్విగుణీకృతం చేయు
మనిషి మనసులోని స్నేహభావమే సమైక్యతా భావాన్ని పెంచు
మనిషికి మాటే అలంకారమై ఏ రంగంలోనైనా
విజయపథంలో నిలుపు
**-సిర సంగీత శ్రీ**
+91 95818 29298

## 'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు



సాహిత్యం, సామాజిక నిర్వహిస్తున్న 'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు
నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ
అడ్మిన్:రమాదేవి 8985613123

### సహనం కూడదు

సరిహద్దు గొడ్డలికి సింధూర రేఖ,
జీవితం పెట్టింది దేశం కోసం మేఖ
వైద్యవైజ్ఞానిక అస్త్ర సన్నాహం,
శత్రువు గుండెకు బంగారపు బాహం.
వాలిన వీరుల పాదజడలు,
వెనకంటున్నయ్ మట్టి అడుగుజాడలు
జననీ పిలిచిన పిలుపు నిద్ర,
ఆపరేషన్ అయ్యింది శక్తుల వీద్ర.
ఉగ్రమై మారిన శాంతి స్వరం,
వేయి గుండెలను గెలిపిన తరం
రక్తంతో రాసిన విజయ గాధ,
వీరులే దేశపు చిరంజీవ గీతాధ.
గాలిలో నినాదం "జైహింద్ జైహో",
దిక్కులు పాడిన జయ ఘోషైనో
సరిహద్దు దాటి పరాయి నీడ,
చెరిపే గుణశక్తి సింధూర వీరబిడ
ఆత్మార్పణం మీద ఆశల దీపం,
చీకటి గుండెల్లో వెలిగిన కాంతితర్పం
ఆపరేషన్ కాదు ఇది అంతరాత్మ,
వీరత వెలిగించిన భారత స్వాత్మ.
**-డా.భరద్వాజ రావినూతల**
కొత్తపట్నం

### అమర జవానులకు శిరోవందనం

ఆపరేషన్ సింధూర్ తో
సత్తా చాటింది భారతావని!
శాంతిధామం ఆనాటి కాశ్మీరం
యోగిపుంగవులు నడయాడిన ప్రదేశం
నేడు మతకలహాలకు ఆయే మూలం!.
దేశభక్తికి లేదు కులం మతం.
అణచవలసింది ఉగ్రవాదం అంటూ
ఆపరేషన్ సింధూర్ ప్రకటించే
భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ!.
మతం పేరుతో మానవత్వాన్ని
కూల్చిన వారిపై సంధించెను పాశుపతం.
ఉగ్రవాదం పై ప్రతీకారం
ఆపరేషన్ సింధూర్.
యుద్ధం లో అతివల శౌర్యం
భద్రకాళీ స్వరూపం!
ముష్కరమూకల పింఛమణచి
నవస్థానాల్లో
ప్రజ్వరిల్లారు నవదుర్గలై!.
నాడు కార్గిల్,పుల్వామా
నేడు పెహల్గావ్ అంటూ చెలరేగిన
ముష్కరుల కు ఆపరేషన్ సింధూర్
భారత విజయ వీర విహారానికి
తార్కాణం!.
భారత జాతి పతాకాన్ని ఎగురవేసి
చెదరిన తిలకానికి ప్రతిగా
భారతదేశం నుదుటన
వీరతిలకం దిద్ది
స్వర్గధామాన్ని ఏలుటకు వెడలిన
అమరజవానులారా
మీ సేవలుమరువం!
మీ కుటుంబాలకు
భారత జాతి మొత్తం
నిలిచేరు అండగా
ఇది జాతి చేసిన ఆన!.
భారతీయులారా
వినండి విన్నపం
విడనాడండి
జాతి కుల మతవిద్వేషం !
ప్రతిఒక్కరూ
మీ లోని చెడు తో చేయండి
నిరంతరం
ఆపరేషన్ సింధూర్ అనే యుద్ధం!.
మతోన్మాదానికి
ప్రేరేపితులు కాకండి!
భావి పౌరులకు అందివ్వండి
భయం లేని బంగారుజీవితాలు!,
**-రాజ్యలక్ష్మి శశిధర్.**



ఈనెల 14న శ్రీ త్యాగరాయ గానసభ గుండవరపు హనుమంతరావు కళావేదికపై నిర్వహించిన శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి జయంతి సభలో ప్రధాన వక్తగా ప్రసంగిస్తున్న పొత్తూరి సుబ్బారావు. చిత్రంలో శ్రీమణి, శ్రీధర సుబ్రహ్మణ్యం, శంకర నారాయణ, కళా వి.ఎస్.జనార్దనమూర్తి, మల్లం రమేష్.




### ఇకనైనా బుద్ధి మార్చుకో

ఉన్మాదం తలకెక్కిన పాకిస్తాన్
మతోన్మాదంతో మదమెక్కిన పాపిస్తాన్
ఇది మేకపోతు గాంభీర్యం ప్రదర్శించే పిరికిస్తాన్
దుర్మార్గమైన దాయాది దేశమ్
కుట్రలకు కుతంత్రాలకది ఆలవాలమ్.
ఆ దేశం ఏర్పాటులోనే రక్తపుటేరులు పారించినది
వేలాదిమంది హిందువుల ప్రాణాలతీసింది
రైలు పెట్టెలను శవాల దిబ్బలుగా మార్చేసింది
చిన్నాపెద్దా ఆడబిడ్డల మానాల తోడేసింది
నిర్దాక్షిణ్యానిగా గుళ్ళు గోపురాల కూల్చేసింది
దుష్ట చతుష్టయమైన దేశం ఈ పాపిస్తాన్.
నిత్యం బాంబుల మోతలు మ్రోగిస్తూ
ఉగ్రవాద చొరబాటుదారుల ఎగదోస్తూ
తూటాలు కురిపిస్తూ అమాయకుల ప్రాణాలుతీస్తూ
మహిళల నుదుటి సిందూరాన్ని తుడిచేస్తున్న
ఈ రాక్షస పాపిని మట్టుపెట్టే సమయమొచ్చింది.
మన భారత జవానులు నిప్పు కణికలై
రణభేరి మ్రోగిస్తూ కదిలింద్రు ఫిరంగులై
ముంబైలో ధమనకాండకు పాల్పడ్డవారిని
యూరిలో జవాన్ల ప్రాణాల తీసినవారిని
పహల్గాంలో మతమడిగి చంపిన వారిని
జై హిందని నినదిస్తూ హరహర మహదేవని గర్జిస్తూ
నలుదిక్కుల నక్కినవారిపై బాంబులు వేసింద్రు
నరహంతక ఉగ్రవాదుల తునాతునకలుచేసింద్రు
ఉగ్రవాద అంతం భారత్ పంతమని చాటినీద్రు
మీచే దగాపడ్డ మా ఆడబిడ్డలకు సిందూర్ దిద్దినీద్రు.
శివమెత్తిన శివంగులు మా ఖురేషీ వ్యోమికలు
అపర చాణక్యులు మా త్రివిధ దళాదికారులు
లోక నాయకుడు మా నరేంద్రమోదీలు
ప్రాణాలిచ్చే దేశభక్తులున్న దేశనీ మాది
ఖబర్దార్.. పాకిస్తాన్ ఇకనైనా బుద్ధి మార్చుకో
**-మండికారి బాలాజీ**

### విజయం మనదే

కాశ్మీర్లో సాగించిన ముష్కరుల
నరమేధానికి సమాధానంగా
మన వీర సైనికులు జరిపిన
ఆపరేషన్ సింధుర్
ఘన విజయం సాధించింది
ఉగ్రవాదుల స్థావరాలపై
ఆపరేషన్ సింధూర్ పేరిట
అత్యంత సాహసోపేతమైన
పోరాటాన్ని కొనసాగించింది.
మన ప్రధానమంత్రి
మోడీ ఆదేశాల మేరకు
త్రివిధ దళాల
మన వీర జవానులు
తమ
వీరోచిత మెరుపు దాడులను చేశారు
పాక్ సైనికుల గుండెల్లో
దడ పుట్టించారు
ఎన్నో యుద్ధ విమానాలను
కూల్చి వేశారు.
మన దేశ త్రివిధ సైనిక దళాలు
పాకిస్తాన్ వారిపై
ఎదురు దాడులు జరిపి
తమ సత్తా చాటినారు
మన వీర సైనికులను మెచ్చిన
మన ప్రధాని మోడీ స్వయంగా
మన సరిహద్దుల్లో ఉన్న
మన సైనికుల వద్దకు వెళ్ళి
జై భారత్ జై మాతాజీ అంటూ
నినదించారు
సైనికులతో పాటు తాను కూడా
ధర్మ సంస్థాపన కోసం
దుష్టులను దునుమాడాలిని
నొక్కి వక్కాణించినారు
ఆపరేషన్ సింధూర్ ఘన విజయం
సాధించిందని కొనియాడారు
మన ఆడపడుచుల
నుదుటి సిందూరాన్ని
తుడిపివేసిన వారికి
ఆపరేషన్ సింధూర్ తో
తగిన గుణపాఠం చెప్పామని
మన ప్రధాని చెప్పినారు
ఏ సమయంలోనైనా సరే
శత్రువులను ఎదుర్కునేందుకు
మనం సిద్ధంగా ఉండాలని
చెప్పి వచ్చినారు మన ప్రధాని గారు
మొత్తానికి ఆపరేషన్ సింధూర్ ఘన
విజయం సాదించింది
జై భారత్ జై జై భారత్
**-అక్కి నర్సింలు గౌడ్**
రంగారెడ్డి జిల్లా

## మినీ కవితలు



అంశం : ఎండలు
పేస్ బుక్ "అమరావతి సాహితీ మిత్రులు" గ్రూపులో డా. రావి రంగారావు 2024 నుండి నిరంతరాయంగా నిర్వహిస్తున్న వారం వారం కవితల వర్క్ షాపులు.
2025 "వారం వారం కవితల వర్క్ షాప్" 14కు మొత్తం 25మంది కవులు తమ కవితలు పోస్ట్ చేశారు. 7కవితలకు ప్రశంసా పత్రాలు లభించాయి.

### భూతాపం

భూమాతకు
జ్వరం
వచ్చింది!
త్వరగా
చెట్లు
నాటండి!!

### విటమిన్ డి

ఎండలని
'ఏసీ'లోనే
పండాడు!
ఎముకలిరిగి
'ఐసీయూ'లో
పడ్డాడు!!

### మిట్ట మధ్యాహ్నం

తోడుగా ఉన్న
నీడను కాస్తా
మాయం
చేశాడు కదా ...
నడినెత్తి మీదున్న
మాంత్రికుడు!

### ఎండమావి

అభాగ్యుల
ఆకలి చూపులను
అన్నం
'ఎండమావి'లా
ఊరిస్తూనే ఉంది!

### వడదెబ్బ

ఎంత
బలవంతుడైతే
మాత్రం ...
దెబ్బలాడేది
భానుడితోనా?
**-ధనుంజయ రెడ్డి**

### వచన కవితలు

ఎండలు ఎండలు
మండే ఎండలు
ఉండ వలిసినవే
కొంత కాలమైనా
లేక పోతే?.
కుండపోతగా కుమ్మరించే
మేఘా లెలా ఆవిర్భవిస్తాయి?.
వేడి కిరణ స్పర్శతో
భూ వనిత తాపాన్ని పెంచి
అతివ కోప తాపాలను
అంత మొందించే ప్రియుడిలా
అమృత వర్ష ధారలచే చల్లబరిచే విద్య
ఒక్క ఇనుడికేగా తెలుసు?!!.
మండే గుండెలోంచే
మంచి గేయ మావిర్భస్తుంది
పండి ఎండిన విత్తనమేగా
మంచిగా మొలకెత్తుతుంది...
పగలు నిప్పుల సెగలు కక్కినా
రాత్రి పిండారబోసిన వసంత చంద్రికల్లో
కలిగిన తిండే ఇష్టులతో తింటే
మహా విందారగించినట్లుంటుంది కదా!.
ఎంత ఎండ తాపమైనా
వెన్నెల రేయిలో
మల్లె పందిరి దాపున
హాయి గొలిపే లేదెమ్మెర స్పర్శతో
సప్త ఋషి మండలంలోని
అరుంధతీ వశిష్ఠుల్లా
అలు మగలుండిన
అదియే స్వర్గం కదా!.
ఉడికిపోయే హృదయ జలాశయల్లో నుండే
అక్షర మేఘా లావిర్భవించి
ఆలోచనల చల్ల గాలులతో
కవితా వర్ష ధారలుగా కురిసి
హృదయ భూతాపాలను హరించి
వృక్ష జంతు జాలాలకే కాదు
మానవాళికి కూడా మోదాన్నిస్తాయి కదా!
**-తోట వెంకటేశ్వర రావు**

### మనిషి లేబుల్

ఉదయాన్నే ఎండను
దొంగగా నిలబెట్టింది గరిక
తన మంచు ముక్కెర దొంగిలించాడని....
ముదిరే ఎండపై తిరగబడి
విచ్చుకొన్నాయి గొడుగులు
చేతికందిన మేఘాల్లా....
ఒడబోసిన ఎండను నీడ బొమ్మలుగా జేసి
బాటసారుల కిస్తుంది చెట్టు...
గొంతెండి పోయిన నదిని చూసి
పిట్ట ఎండుటాకులా రాలిపోయింది...
తడిసి ముద్దయిన రిక్షావాని చొక్కాలోని
ఉప్పు మడుల్ని నీరసంగా
లెక్కబెడుతున్నాడు సూర్యుడు...
అడుగులు తోడులేక ఒంటరై రోడ్డు
మరీచికల మడుగై కాగుతుంది...
నిలువ నీడలేని నగరం
గాడ్పు గుండెల్లో దిగబడగానే
అడవిని హత్య చేసిన నేరాన్ని
ఒప్పుకుంటుంది...
తిరిగే గ్లోబుపై దేవుడు
మనిషి లేబుల్ ముద్రించినపుడే
భూమి మండే గోళమైపోయింది
ఎండే వికృత కళేబరమైపోయింది...
**- ఆర్. వి. వి రాజా**

### వేసవి తీరు

వేసవి వచ్చిందంటే చాలు
చిన్నపిల్లాడైపోతాడు.!
ఎవరెంత చెప్పినా
వినిపించుకోడు సూరీడు.!
విచ్చలవిడిగా తన
సంపదను ఖర్చు చేస్తాడు.!
సూరీడు చెక్కిన శిల్పమే
వేసవికాలము.!
భూమి బొమ్మను
ఆడించే లయకారుడు
సూరీడు.!
భూమి కండకు
డి విటమిన్
ఒడాకాలము...
ఎండని
మాయపుచ్చలేదు
మల్లెల అత్తరు .!
మామిళ్ళ తీపి ముద్దులకు లొంగదు...
చలువ పందిళ్ళలోని
పానకం , వడపప్పుల ఎరకు దొరకదు.!
ఆమెను ఎవరూ
ఆహ్వానించ నప్పటికీ ,
నిండా మేకప్ వేసుకొని
ప్రకాశిస్తూనే ఉంటుంది
వేసవికాలము.!
ఎండాకాలపు
మొండితనాన్ని
వివరించలేము.!
ఎండ చేయు అల్లరిపై
ఓ కన్ను వేశాడు మానవుడు .!
బుద్ధికి పదును పెట్టడం మొదలెట్టాడు.!.
సోలార్ ప్యానల్స్ ద్వారా
వేసవికాలం నుండి లబ్ధి పొందుట
నేర్చుకున్నాడు.!
ఆలోచిస్తే..
యుగాల నాటిది ఈ ఎండ కథ .!
చూడగలిగితే...
ప్రతి ఋతువులోనూ ,
ప్రతి కాలములోనూ
మనిషి మనస్తత్వం గోచరించును.!.
నాన్నలా కఠినంగా ఉండాల్సిందే
వేసవికాలము...
లేదంటే వాన కురిపించే
ప్రేమను ఆస్వాదించలేము.!,
చల్లని కుండలు చేసే కుమ్మరికి
అన్నం పెట్టే కంచం
ఎండాకాలము.!
రైతన్నకు విశ్రాంతి నిచ్చు
మంచం ఎండాకాలము.!,
వేసవి కాలానికి పిల్లలంటే ప్రాణం ...
వస్తూ వస్తూ పిల్లల కోసం తీసుకొచ్చును
సెలవుల వరం.!.
అత్యంత శక్తివంతమైనది
ఎండాకాలము.!
అది విడిచే నిప్పుల వర్షాన్ని
తప్పించుకొనుటకు
అడుగడుగునా చెట్ల గొడుగులను
అడ్డు పెట్టుకొనుట శ్రేయస్కరము.!
**-లీలాకృష్ణ**

### "ఎండతగలాలి"

'ఎండలు"లేక
ముసురుపట్టి
డబ్బాలో సరుకులు
పురుగు పట్టి నట్లు..
మనిషి మెదళ్ళు...
ఎండ తగలక
ఏసీ గదులలో
చెదలుపట్టి పోతున్నాయి...
అప్పుడప్పుడు ...
ఏసీలు వదిలి
కాయ కష్టంచేసే
"మనిషి"తో
"ఎండలు" తగిలేలా
కలిసి తిరగండి
పట్టిన చెదలు
మాడిపోతుంది.
బట్టపైన పెట్టిన
పిండిచుక్కలు
ఎండ తగలకుంటే
కమ్మని వడియంలా
మారకుండా
బూజుపట్టినట్లు
ఎండ తగలని
నేటిబాల్యం..
కార్పొరేట్ల ఏసి బడుల్లో
బూజుపట్టిన
ఆలోచనలతో చెడిపోతున్నది..
సర్కారు బడులలో
సగటుపిల్లల సహవాసం చేస్తూ
ఎండల్లో ఆడుతూ
కష్టసుఖాల
జీవిత పాఠాల్ని చదవనిచ్చి
మంచి పౌరులుగా ఎదగనిద్దాం...
కుండీలో
బలహీనపు మొక్కలా కాక...
ప్రకృతిలో పెరిగే
ధృఢమైన వృక్షంలా...
**-వక్కలగడ్డ వెంకటేశ్వర రావు**

### మినీ కవితలు

**ఎర**

ఉచితాల ఎరవేసి
అందల మెక్కిన పులి
ఏసీ గదుల్లో సేద తీరుతూ,
ఎర లోని గొర్రెలు
చెమటలు కక్కుతు ఎండలో..

**పథకాలు**

ఎన్నికల ముందు
ఇంద్రధనుస్సులా
ఎన్నిక లయ్యాక
ఎండమావుల్లా
ప్రభుత్వ పథకాలు.

**ఆస్వాదించుట**

మల్లెలు, మామిళ్ళను
ఆస్వాదించాలంటే
మండుటెండలను,
సుఖాలు ఆస్వాదించాలంటే
కష్టాలను భరించాల్సిందే...

**కరుగుట**

రికార్డు స్థాయి ఎండలకు
హిమాలయాలు
కరుగుతున్నయ్ కానీ
మనిషి హృదయం
కరుగదు
చెట్లు నరుకుట
మానదు.

**దెబ్బ**

బైట కెడితే
ఎండ దెబ్బ
ఇంట్లో ఉంటే
విద్యుత్ బిల్లు దెబ్బలతో
మధ్య తరగతి విలవిల
**-సంబరాజు రముణి**



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.